Regd No. 45 / M 3813

102 809

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమ సం॥ జ్యేష్ఠ శు॥ ౧౨ (౧౭-౬-౧౩౪౯ ఫ.) సోమవారము సంచిక ౧౩

ఫ్రాన్సు ప్రధాన నగరములో జర్మను సేనల ప్రవేశము

నౌకా యుద్ధములలో ఇటలీ నష్టములు

ఇటలీయెడ తుర్కీ-వైఖరినిగూర్చి ఆలోచన

జూను ౧౦ వ తేది అర్ధరాత్రి ఇటలీ బ్రిటను ఫ్రాన్సులపై యుద్ధముప్రారంభించెనని విని యుంటిమి ఇప్పుడు ఇటలీవిమానములు మాల్టా లోను, ఏడన్‌లోను శత్రుసేనయున్నవని తలంచి స్థానములపై బాంబులను వర్షించుచున్నవి బ్రిటీషువిమానములు ఇట్లే వేర్వేరు కోట్ల ఇటలీ వారి సైనికస్థానములని తలచినవాట్లపై బాంబులు వర్షించుచున్నవి ఇరుపక్షములవారును తమ కుకొద్దినష్టము కలిగినదని అంగీకరించినారు

మే ౧౧ వ తేదినాడు మాల్టాపైకి నాలుగు సారులు ఇటలీవారి విమానములువచ్చి బాంబులు వేసిపోయెను ఇటలీవారి విమానమొకటి క్రిందకూల్చబడినట్లు లండనునుండి వచ్చినవార్తలలో తెల్పబడినది, జూను ౧౨ వ తేదినాడు ఇటలీ వారి విమానాలు మాల్టాపైతిరిగి సైనికస్థానముల పై మరల బాంబులనువేసి క్షేమముగా తిరిగిపో యెనని ఇటలీప్రభుత్వమువారు ప్రకటించినారు అదే ప్రకటనలో జూను ౧౦ వతేది అర్ధరాత్రి ఇటలీవారి భూసేనయు, నౌకాసేనయు, వైమానికసేనయు వాటికిచ్చినఆజ్ఞలనవి నెరవేర్చినవని ప్రకటించబడినది జూను ౧౨ వ తేదీనాడు ఉదయము ౯ గంటలకును, ౧౩ వ తేది ఉదయము రెండుసారులును ఇటలీవారివిమానములు ఏడను పైకి బాంబులువేసెనట ఒకఇటలీ విమానము క్రిందికి కూల్చబడెను బ్రిటిషు మెసేజుపైకి జూను ౧౨ వ తేది ఇటలీవిమానాలు రెండుప ర్యాయములుపోయి బాంబులువేసెను జూను ౧౪ వ తేది మాల్టాపైనను, సూడానుపైనను ఇటలీవిమానాలు బాంబులువేసెను

ఇక బ్రిటీషువిమానములు ఇటలీవారి ప్రదేశములపై గావించిన విమాన దాడులనుచూచెను బ్రిటిషువిమానాలు ఇటలీవారి తూర్పుఆఫ్రికాలో తూర్పులిబియాలోనున్న ఇటాలీయ సేనలపై జూను ౧౧ వ తేది బాంబులువేసెను పెట్రోలు నిలవచోట్లపై అగ్నిగోళపుబాంబులు వేయబడెను మూడు బ్రిటిషువిమానాల జాడ తెలియలేదు జూను ౧౨ వ తేది బ్రిటిషువిమానాలు ట్యూరిసుపైనను బాంబులువేసెను ఇదేతేదిఉదయము లిబియాలోటోబ్రక్ హార్బరుపై బాంబులువేసి ఇటలీవారి యుద్ధనావనొకదానిని, రెండు జలాంతర్గాములను నాశముచేసెను జూను ౧౩ వ తేదినాడు బ్రిటిషు విమానములును నౌకలును టోబ్రక్ రేవులో ఇటలీవారి నౌకలపైక దాడిచే డలునట్లును, బ్రిటిషువారి విమానాలును, నౌకలను ఇటలీవారివిమానాలును నౌకలును, భూసేనలు మ తరిమిచేసినట్లును ఇటలీవారు ప్రకటించినారు కాని తమఓడఒకటి సముద్రములో మునుగగను అను తీసివేయుటకై ఉపయోగించబడునట్టిది ముంచబడినదనియు, కొంత మంత్రసామగ్రి చెడినదనియు వారలంగీకరించినారు ఇటలీవారి తూర్పుఆఫ్రికాలో అస్మారా, గొరా, అడియోల, ఆగోర్డాటులవద్ద విమానాశ్రయములపై బ్రిటిషువిమానాలు బాంబులువేసి కొంతనష్టము కలిగించినట్లును ఇటలీవారిప్రకటనలోగలదు జూను ౧౨ వ తేదీ నీరసైకాపై ఎగిరి అరుబ్రిటిషు విమానాలు క్రిందికి కూల్చబడినవని ఇటలీవారే ప్రకటించినారు ఉత్తరఇటలీపై ఒకబ్రిటిషువిమానము రాత్రివేళసంచరించినట్లును ఇదేప్రకటనలోనుండెను.

ఇక నౌకాయుద్ధములలో ఇటలీవారికే ఎక్కువనష్టముకనిపించుచున్నది అటలీయుద్ధప్రకటన జరుగగానే జిబ్రాల్టరు రేవులోని ౬ ఇటాలియానౌకలు ఆత్మవిహతయత్నము చేయబోగా అవి బ్రిటిషునౌకాధికారులచే ఒడ్డుకుచేర్చబడెను దర్బానులో మూడు ఇటాలియాఓడలు ఒడ్డుకు చేర్చబడెను ఫ్రీమాంటిల్‌వద్ద ఒక ఇటాలియానౌక బ్రిటిషువారిచే పట్టుకొనబడెను కలేద్రియారేవులోని ఇటాలియానౌకయు ఇట్లే పట్టుకొనబడెను మొరాకోలో క్యూటారేవుకు కొంచెము చెడిన ఒకజలాంతర్గామి చేర్చబడెను

మిత్రమండలవారికి లభించిన అరేబియా వల జిబ్రాల్టరు జలసంధిశాఖలో తిరుగుచున్నవి జూను౧౧ వతేదినాడు బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో ప్రధాని చర్చిల్‌గారి పక్షమున మిస్టర్ అట్లగారు గావించిన ప్రకటనలో ౧౪ఇటలీ ఓడలను బ్రిటిషువారు పట్టుకొనినట్లును, ౧౦ ఇటలీఓడలను రేవులకుచేర్చినట్లును మూడు బ్రిటిషు ఇటలీఓడలు ఆక్రమించినట్లును గావించుకొనినట్లును చెప్పినారు

ఇటలీపై యుద్ధప్రకటనలు

ఇటలీ ప్రధాననగరము రోములో దక్షిణ ఆఫ్రికావారి "నాన్‌జీ అఫేర్స్" అను అధికారి యుండును అతను ఇటలీతో దక్షిణ ఆఫ్రికా యుద్ధములోనున్నదనుదానికి నివర్తించుగాతాను

బ్రిటిషుసేనల శౌర్యము

జూను ౧౨వతేదినాటి వార్తలలో జర్మనుసేనలు పారిసునగరమునుకు సమీపములో ప్రవహించు నది వద్ద జర్మనీసేను బ్రిటిషుసైనికులు ౨౦ మంది మూడుగంటలసేపుఆపి ఆబంగ్లాలోనుండి మాకిన ౧౨౦మంది జర్మనుసైనికులతో ఎదురెదురుగపోరాడి, తుదకు వెనుకకుసారిపోయిరి జూను ౧౨వతేది జర్మనుసేనలు రీమ్సువైపుపోవుచుండుట ప్రధానమైయుండెను ఈశాన్య పెర్సెక్చాంపెయిన్ ప్రాంతములోదిగువ సీన్ నదిపై జర్మనుసేనలు ఫ్రెంచిసేనలనుకలిసెను రీమ్సునుచేరుటకై జర్మనులుచేసినపోరాటములో జర్మనులతో చాలసేపు ఫ్రెంచివారుపోరాడి తుదకు మాంటగ్నీదువరకు వెళ్లిపోయిరి జర్మనులకుచాల నష్టముకలిగెను

జూను ౧౪వతేది పారిసునగరమునకు ఎదుట ను వెనుకను ఘోరయుద్ధముజరిగెను దక్షిణ సీనునుపైకి క్రొత్తజర్మనుసేనలుపడెను రీమ్సువైపుపోవుచున్న సేనలు మార్నీనదిదాటి డెర్మాన్సువైపుపోయి, మాంట్‌మిరయిల్ వైపు పోసాగెను షాంపేను రంగములో జర్మనుసేనలు సెయింట్ డిజియర్ వైపు పోవుచుండెను సాయంత్రము జర్మనులనెదుర్కొను పోరాటమును వేసు ప్రారంభించగా ఫ్రెంచివారు గొప్పనష్టముతో పంపివేసెను

విమానాలు

జూను ౧౧వతేదినాడు ఫ్రెంచి విమానాలు జర్మనువిమానాలు దిగుచోట్లపై బాంబులువేసెను బ్రిటీషువారి హింకెలు విమానాలుచేయునట్టి రోస్టాక్‌లోని కర్మాగారాలపై అగ్నిగోళ బాంబులనువేసెను జూను ౧౨వతేది ... ప్రాంతములో బ్రిటిషుసేనలు జర్మనుసేనలను బాధించుటకై బాంబులువేసెను రెండు జర్మనువిమానాలు క్రింద కూల్చబడెను నాల్గు బ్రిటిషు విమానాలజాడ చిక్కలేదు- మరికొన్ని బ్రిటిషు విమానాలు పశ్చిమజర్మనీలో సైనికప్రాముఖ్యముగల చోట్లపై బాంబులువేసెను

ఫ్రెంచిసేనలను మాజినాటు కోట నుండి విడదీయుయత్నము

అమెరికాకు ఫ్రెంచిప్రధాని విజ్ఞప్తి

ఈజూను ౧౧వతేదినుండి ౧౫వతేదివరకు వచ్చినవార్తలవల్ల జర్మనుదాడియెదుట ఫ్రాన్సుసేనలస్థితి కష్టముగానున్నట్లు కనబడుచున్నది జర్మనుసేనలు లక్షలకొలదిమందితో పైబడుచున్నవి, ప్రతిచిన్నప్రదేశమునుకూడ వారల వశముకాకుండ సంఖ్యలో తక్కువగానున్న ఫ్రెంచిసేనలు పోరాడుచుండుట ఫ్రెంచిసేనల శౌర్యమునకు నిదర్శనమాగానున్నను వరుసగా ౫ రోజులు నిద్రలేకుండ పోరాడిన ఫ్రెంచిసైనికులనుచూచి గుండెనీరైపోయిన ఫ్రెంచిప్రధాని అమెరికా అధ్యక్షునికి పంపిన ఒకసందేశములో, అధ్యక్షుడు మిత్రమండలివారికి ఎక్కువవిమానములను ఆయుధములను ఇచ్చుటకు గావించిన ఉదారనిశ్చయమునకై కృతజ్ఞతచెల్పి, సేనలుపంపుటతప్ప తక్కినసహాయమునంతయు అన్యము కాకముందే చేయవలసినదని అమెరికాను విన్నవించినాడు ఈసందేశము పంపినతర్వాత జూను ౧౪వ తేదిరాత్రి గావించిన బ్రాడుకాస్టులో ఫ్రెంచి యోధుల శౌర్యమును అభినందించి అమెరికానుద్దేశించి "తాము నాజీజర్మనీకి విరోధులమని ప్రకటించుటకు వారలింకను ప్రయత్నముచేసెదరా" అని అడిగెరి "సర్వముశ్రద్ధతోపనులుచేయుట కిదియొంతమాత్రము సమయముకాదు యుద్ధము ఫ్రాన్సుదేశముయొక్క ప్రాణమునిమిత్తమై వచ్చినది" అని ఫ్రెంచిప్రధానిగారుచెప్పిరి ఈ వాక్యము యుద్ధమెట్లున్నదో సూచించుచున్నది అమెరికా అధ్యక్షునికి పంపిన సందేశములోని ఈమాటలను చూడుడు "మేముపారిసునగరము ఎదుట పోరాడెదము నగరము వెనుకవైపు పోరాడెదము మా రాష్ట్రములలో ఒకదానిలో దాగియుండి అక్కడినుండి వెళ్లగొట్టగలనో, మేము ఉత్తరఆఫ్రికాకుపోయెదము, ఇకను అవసరమైనచో అమెరికాకు పోయెదము"

పారిసులో జర్మను ప్రవేశము

ఈ యుద్ధములో ఈవారమందు ముఖ్యవిషయములలో మొదటిది జర్మనుసేనలు జూను౧౪వ తేది పారిసునగరము ప్రవేశించెననునది ఫ్రెంచి సేనలు ప్రతియొకప్రదేశమును జర్మనులవశముకాకుండ మొండిపట్టుపట్టుతో తుదివరకు పోరాడుచున్నట్లు ఫ్రాన్సు ప్రధాననగరము పారిసునగరము పోరాడియుండిరి గతసంచికలో ఫ్రెంచి మంత్రివర్గమును తోడ్పడుచుండు ఉన్నతాధికారవర్గమంతయు ప్రధాననగరమునుండి రాష్ట్రములకు పంపివేయబడినట్లు చూచియుంటిమి జూను ౧౧వ తేదినాటికి ఫ్రెంచిమంత్రివర్గము కూడ ప్రధాననగరమునుండి వెళ్లిపోయెను విదేశముల ప్రభుత్వాల ప్రతినిధులుకూడ ప్రధాననగరము జూను౧౩వతేదిరాత్రి వదలిపోయిరి ఫ్రెంచిసేనలు నగరమునకువెలి దాని ఎదుటిభాగమున వెనుకభాగమునను పోరాడుచున్నవి పారిసులో పోలీసు ఎవరున్నారో మేము చెప్పజాలము

ఈవారములోజరిగిన ముఖ్యమైన రెండవవార్త రీమ్సును ఆక్రమించిన జర్మనులు ఫ్రాన్సుకోటలగు మాజినాటు కోటనుండి ఫ్రెంచిసేనల నుండి విడదీయు ప్రయత్నము చేయుచున్నారనునది దీనికిఅక్కడ ఫ్రెంచిటాంకులు అడుగుటకు భూమి సరుకుగా అనుకూలముగాను న్నది ఈప్రయత్నము ఎంతవరకో ఆలోచించవలసియున్నది

బ్రిటిషు, ఫ్రెంచి సేనలఒకదళము ముట్టడి

ఈవారములోజరిగిన ఫ్రాన్సునందలి యుద్ధములోని ఇంకొకముఖ్యసమాచారము నార్మండీయొక్క ఉత్తరసముద్రతీరములో ఫ్రెంచిసేనలకుతోడుగా పోరాడుచున్న బ్రిటిషుసేన డివిజను ఒకటి (అనగా ౧౨వేలమందిసేన, జర్మనులచే ముట్టడివేయబడి లొంగిపోవలసివచ్చినట్లు విషాదకరమైనవార్తవచ్చినది ఈసేనలో కొద్దిభాగము మాత్రము సముద్రతీరమునకు తప్పించుకొని ఇంగ్లాండుకు పంపబడినది సెయింట్ వాలరీవద్ద ఫ్రెంచిసేనలు సముద్రమార్గమున తప్పించుకొనుటకు యత్నించి ఓడక లొంగినట్లు జర్మనీ ప్రభుత్వ ప్రకటన మొకటి తెల్పుచున్నది ఈవిషాదసంఘటనలు జూను ౧౨ వ తేదికిపూర్వమూజరిగినవి

ముఖ్యవిషయములను వేరుగానుంచి తక్కిన సమాచారములనుపరిశీలింతము తెలుపబడుచున్నది జూను ౧౧ వతేదినాటికి దక్షిణమున ఫ్రెంచి సేనలు జర్మనుసేనలకు అపారనష్టము కలిగించెనని

చైనా జపానుల పోరాటము

చైనాలో యాంగ్ట్సీనదిపై రేవుఅగు ఇచాంగు పట్టణములోనికి జర్మనుసేనలు చొచ్చినట్లు జర్మనులనుమించిన లంచములో చైనారాయబారి ఇచాంగుచేరుటకై సమ్మతించిన జపానుసేనలు ౩౫ మైళ్ళ దూరములనే జూను ౧౧వ తేదినాడు నిరోధించబడినట్లు జూను ౧౨వ తేదినాడు చెప్పినారు

ప్రజలు-ప్రభుత్వం

ప్రభుత్వమన నేమి?

నేటి ప్రభుత్వవిధానమెద్ది?

ప్రభుత్వములో

ప్రజలస్థానము

ప్రజల కర్తవ్యం

మొదలగు విషయములు, వాని పరిష్కార విధానములు విపులముగ చర్చింపబడినవి

వెల తపాలావ్యయముతో ౫ అణాలు

వార్షిక మూల్యము రు ౧-౫-౦ లు

ప్రకాశకులు -

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

మున్నూరు కాపు నవయువక మండలి (హైద్రాబాదు)

బీదవిద్యార్థుల దరఖాస్తులు కావలెను

మైమండలిపక్షమున మున్నూరు కాపు బీద విద్యార్థులకును విద్యార్థినులకును విద్యార్థివేతనములు, బసిశీతములు, పరీక్షారుసుములు, పాఠ్యగ్రంథములు తత్సంబంధమైన ఇతర పరికరములును ఇచ్చుటకు నిర్ణయింపబడినది కావున పైవాటిలో ఏవిధమైన సహాయము కావలసియున్నను రెండు వారములలోపల అధ్యక్షుని పేర వివరములతో దరఖాస్తులు పంపవలెను

ఎఱ్ఱం సత్యనారాయణ, అధ్యక్షులు, ౨౧౫౦ ఈసామియా బజారు హైద్రాబాదు, తే. ౧౫-౧౨-౧౩౪౯ం

ఇట్లు సంగిశెట్టి బొబయ్య, సహాయకార్యదర్శి

కరోడిగిరి నాజిం

హైదరాబాదు (దక్కన్), జూను ౧౭

మొహియుద్దీన్‌అహ్మదు కరోడిగిరినాజింగారు ఉపకారవేతనముపై ఉద్యోగమును చాలించుకొన్నారు ఆసంగిస్పములో వారికి కరోడిగిరి శాఖవారు విందొసగిరి

... ...

ఫ్రెంచివారు ప్రకటించినారు, మైన్సీ మరియు మ్యూజనసుమధ్య జర్మనులు అదేరోజున తరుము గొట్టబడిరి ఈరోజు ఇంకొకసంగతి సముద్రమునకును ఆయిగ్నదికినిమధ్య జర్మనుసేనలు అడ్డగించబడెను ఈసేనలు సీనునదిదాటు యత్నించుచుండెను. జూను ౯ వ, ౧౦ వ తేదులలో జర్మనుసేనలు రెథేలికివైపులకు ముందుకు పోజాలలేదు

తనప్యాసుపోర్టును కోరుచున్నాడని ఇటలీ ప్రభుత్వమునకు తెలియపరచెను జూను ౧౧వతేది అర్ధరాత్రినుండి న్యూజీలెండుయొక్క గన్నరు జనరలు ప్రకటించినారు యుద్ధములోనున్న దేశాలకు సహాయిచ్చికొన్నదేగాని సరసులనుఅమ్మరాదను నిషేధమునువిధించు శాసనమును అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టుగారు ఇటలీకినిర్ణయించేసినారు అమెరికాలో ఇటలీదేశపు కన్సల్ జనరల్ కార్యాలయమువారు ఆదేశములో ఫాసిస్టు ప్రచారములు చేయుచున్నారనియు, వారలను కనుపెట్టియుండి, అవసరమైనప్పుడు అరెస్టు చేయవలసినదనియు ఆజ్ఞనిచ్చు పత్రములు అమెరికాలోని న్యూయార్కు పోలీసులకు పంపిపెట్టబడినవి

భారతదేశములో ఇటాలీయుల అరెస్టులు

భారతదేశములో వైస్రాయిగారు సార్వభౌముడు ఇటలీతో యుద్ధములో నున్నట్లు ప్రకటించినవెంటనే, కలకత్తా బొంబాయి కరాచి, మద్రాసు లక్నో మున్నగు పట్టణములలో నుండు ఇటాలీయపౌరులు పట్టుకొనబడి నిర్బంధములో నుంచబడుచున్నారు మొత్తము భారతదేశములో ౬౮౦ ఇటాలీయులున్నట్లు చెప్పుచున్నారు బొంబాయిలో ఇటాలీయ స్త్రీలనుకూడ పట్టుకొనుచున్నారు ... ఇటలీకంపెనీల సొత్తంతయు భారతప్రభుత్వముచే వశపరచుకొనబడినది,

(మొదటిపేజీ తరువాయి)

ఆజాదుముస్లింపక్షసభలో అల్లరి

అహమదాబాదు జూ౯

యీనాడు మరలయిక్కడ కాంగ్రెసు భవనమువద్ద అజాదు ముస్లింపార్టీవారు బహిరంగసభను యేర్పాటుచేసిరి బొంబాయిపూర్వమంత్రి ఎస్ వై నూరీగారక్కడికిరాగానే మరలఅల్లరి ప్రారంభమయ్యెను నూరీగారు ఉపన్యసించుటకు లేవగానే ప్రతికూలపక్షమువారులేచి ముందుకుతోసుకొనివచ్చిరి అంతలోపోలీసువారువచ్చి వారలను తరిమిరి కానిసభలో కేకలును గోలయు తగ్గలేదు అందువల్ల నూరీగారి వుపన్యాసము యెవరికిని వినబడలేదు

తరువాత సభ కాంగ్రెసు భవనములో జరిగెను. కానిఅక్కడ గోలతగ్గలేదు "నేనిప్పుడు మాటలాడవీలులేకుండ కొందరు చాల గోలచేయుచున్నారు గనుక నేను మరిఒకసారి ఉపన్యసింతును"అని నూరీగారు చెప్పిరి అంతటితో సభ ఆగిపోయెను

సభఆగిపోయినతరువాత ప్రతికూలురు ఒకరెడుసభ్యులంటియనుకొట్టి అతనిచ్ఛత్రమును లాగుకొనిరి వారువానిని తగులబెట్టుమనగా పోలీసువారువచ్చి ముగ్గురినిఅరెస్టుచేసిరి ఒకసార్జెంటునుకొట్టినందుకు మరిఒకరినిఅరెస్టుచేసిరి మొత్తము ౫అరెస్టులుచేసిరి

భారతశాసన సభ గడువు హెచ్చింపు

సిమ్లా జూ౯౧౦

ఇండియాప్రభుత్వమువారీ క్రిందిప్రకటన గావించినారు,—

౧౯౩౫సంవత్సరము అగస్టు ౧౯వతేదిన భారతశాసనసభ కాలపరిమితిని ఒకసంవత్సరము కాలము అధికముచేయుచు వైస్రాయిగారు ఒకఉత్తరువుప్రకటించియుండిరి ఈఉత్తరువు ననుసరించి శాసనసభకాలపరిమితి ౧౯౪౦సం॥ అక్టోబరు ౧౨వ తేదీ అంతమొందును ఈతేది మొదలు'మరియొక సంవత్సరముకాలము శాసనసభ కాలపరిమితి వైస్రాయిగారు అధికముచేయుచున్నారు '

భారతశాసన కాలపరిమితి ౩సంవత్సరములైననూ నూతనసంస్కరణములను అమలునకు తెచ్చు సందర్భమున ఇప్పటికే సభకాలపరిమితి మూడు సంవత్సరములు అధికముచేయబడినది యుద్ధము వల్ల మరలఒకసంవత్సరమువరకు కాలపరిమితి అధికముచేయబడినది

ఉదయభారతి

గురుకులం

జూ౯ ౧౦వతేదీ పునరారంభం ఉత్తమమైన విద్యావిధానం, ప్రత్యేకశిక్షణ పుష్టికరమైన ఆహారం ఆరోగ్యకరమైన వాతావరణం బాలబాలికలకు సర్వవిధాల తగిన పాఠాలు

వివరాలకు

ప్రిన్సిపాల్, ఉదయభారతి గురుకులం, తేలప్రోలుపోస్టు కృష్ణాజిల్లా

నోట్లను నిరాకరించరాదు

దేశరక్షణ నిబంధనలలో సవరణ

సిమ్లా, జూ౯ ౧౦

అప్పుగను గాని, మరియే వ్యవహారమునకు గాని నోట్లను లేక నాణెముల నిచ్చినచో నిరాకరింపరాదని భారతదేశరక్షణ నియమావళిలో మార్పు గావింపబడినట్లు గజెట్టులోప్రకటనచేయబడినది

నాణెములసప్లయికి యేర్పాటులు

ఎన్ని నాణెములు కావలెనన్న అన్ని నాణెములను ప్రజలకు అందుబాటులో నుంచుటకుగాను కేంద్ర ప్రభుత్వమువారు రిజర్వుబ్యాంకు, ఇంపీరియల్ బ్యాంకుల వారితో యేర్పాటు చేసియున్నారు

జయపూరులో ప్రజాపాలన లేదు

జయపూరు, జూను ౧౦

జయపురం సంస్థానములో ప్రజాపరిపాలనము యేర్పరచుటను మహారాజుగారు నిశ్చయించిరను అభిప్రాయము చాలమందికికలిగినది ఇది నిజముకాదు జయపూరు సంస్థానములో ప్రజాపరిపాలనము యేర్పడవలెనని కోరుచున్న ఒక సంఘమును రిజిస్ట్రేషను చేయుటకు అధికారులీవిధం అనుమతినిచ్చారేగాని ప్రజాపరిపాలనమును యేర్పరచలేదు-అని అధికారులు ప్రకటించిరి

సింహళం భారతీయ వోటర్లు

సింహళం కాంగ్రెసు మొర

కొలంబో (టపా)

భారతీయులకున్న ఇప్పటివోటు హక్కును తొలగించుటకు సింహళ స్టేటుకౌన్సిలుసెగ్గించిన తీర్మానముద్దేశించుచున్నదనియు, పార్లమెంటులో చేసినవాగ్దానమునకు విరుద్ధమనియు, కాలనీ మంత్రిజోక్యము కలిగించుకొనవలెననియు ఇంగ్లండులోని కాలనీల మంత్రికి సింహళ భారతీయ కాంగ్రెసు కాలనీల మంత్రికి తంతి పంపెను

క్రొత్త ఎన్నికలవాయిదా

మైసూరు అసెంబ్లీతీర్మానము

మైసూరు, జూను ౧౦

క్రొత్తరాజ్యాంగ విధానము ప్రకారము శాసనసభలకు ఎన్నికలు సెప్టెంబరులో జరుపక వాయిదా వేయవలెననియు, యుద్ధసమయము ఎన్నికలకు తగినసమయముకాదనియు మైసూరు అసెంబ్లీ తీర్మానించెను

అబద్ధపు వార్తలు

బీబీనగరు, జూను ౩

సంపుటము ౨ సంచిక ౩౬ విక్రమనామసంవత్సర వైశాఖశుద్ధ సోమవారంనాటి దివ్యవాణి పత్రిక వార్తలలో మా బీబీనగర్ గురించి ఒకవార్త ప్రకటింపబడినది అట్టి పూర్తివార్త యీక్రింద పొందుపరచుచున్నాము.

"బీబీనగర్

ఈపురములో పరాంకుశం పురుషోత్తమాచార్యులవారు బాల్యవివాహ నిషేధశాసనముగూర్చి పురజనులకు రజస్వలానంతర వివాహము ధర్మవిరుద్ధమనియు శాస్త్రసమ్మతముకాదనియు నిదర్శనములుచూపి బాగుగాబోధించిరి మనకు బాల్యవివాహమే యోగ్యమనియు దీనివలనగలుగు లాభములు జూపుచు తమనిపుణతతో విశదపరచిరి ఏకగ్రీవముగ సభికులందరు వారి సంతోషపూర్వకముగా మహజరునామాలపై సంతకాలుచేసిరి.

ఇట్లు సనాతనాభిలాషి

వేరళ్లపల్లి వెంకటరామయ్య"

పైవార్తలో ఎంతనిజమో, ఎంతబూటకమో బయలుపరచుట మావిధియనితలచి మేము పత్రికలో ప్రకటించుచున్నాము కొన్నిమాసములక్రిందట "దివ్యవాణి" పత్రికయందు మహజరునామాయొక్క నమూన ప్రకటించియుండిరి అట్టి ప్రకటన కాగితము వెంకటరామయ్యశర్మగారు మావద్దికి తెచ్చి, దీనిపై సంతకముచేయుమనికోరిరి. మేము నిరాకరించితిమి, వారు అంతటితోనే ఆపనిని విరమించుకొనిరి తరువాత మల్కాపురమునందు జరిగిన సప్తమాంధ్ర మహాసభను మాలో విద్యావంతులగు యువకులము చాలవరకుపోయియుంటిమి ఆట్టిసమయములో మనపనినిర్విఘ్నముగా కొనసాగునని ఎంచి ప్రజలకు ఏదృష్టాంతములుజూపక సంతకములుగైకొన మొదలిడిరి కొందరి నిరక్షరకుక్షులవద్ద విషయములుజెప్పక నే సంతకములు తీసికొనిరట మేము యీరీతిగ జేసినామని ప్రకటించుకొన్న ప్రకటనయందే మేము జెప్పిన దృష్టాంతములకు సభికులు సంతోషపూర్వకముగా సంతకాలు చేసినారని వ్రాసినారు సభికులంటే యెవరు? ఒక సమావేశమందు పాల్గొన్న ప్రజలను సభికులందురు వీరు సభజేయనిది, వీరు మహజరునామాలపైన సంతకాలు తీసుకున్నంతమాత్రాన అది సభయగునా? వీరుతీసుకున్నటువంటి సంతకాలు న్యాయమైనటువంటివికావని గుర్తెరింగి, తప్పును కప్పుపుచ్చవలయునని యీవిధముగ ప్రకటించుకొనుట హాస్యాస్పదముకాదా? వార్తను పత్రికకు పంపినటువంటి సనాతనాభిలాషియగు శర్మగారు యెంత సనాతనులో పత్రికాపాఠకులే గ్రహింపుకొందురు గాక! నిజాంరాష్ట్ర అయిదవ ఆంధ్రమహాసభ షాద్‌నగరులో జరిగినప్పుడు, మాతోపాటువారు అక్కడికివచ్చి శారదాబిల్లుకు అనుకూలముగా వోటు యిచ్చుటయేగాక పంక్తిభోజనముకూడ చేసియుండిరి. అట్టిదోషమునకు పశ్చాత్తాపపడి ప్రాయశ్చిత్తము చేసికున్నారో ఏమో తెలియలేకుండ యున్నాము వీరు సనాతనులమని చెప్పుకొనుటయేకాని వీరు నిత్యముచేసేటువంటి పనులు సనాతనమునకు తగనటువంటివి యెన్నియోజేయుచుందురు అవిఅన్నియు యిక్కడ వ్రాయుటన్న

జమాబందీ మురాఫాలో సహాయము

నల్లగొండజిల్లా ఆంధ్రజనసంఘము ఏర్పాటు

రామగిరి, ౮ ౮ అమర్దాదు

నేను సాయంకాల మూడుగంటలకు జిల్లాసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము రా పులిజాల వేంకట రంగారావుగారి భవనమునందు సమావేశమయ్యెను.

స్థాయిసంఘముపైపున జమాబందీ మురాఫాలను గురించి న్యాయసహాయమునకై వ్రాయబడిన లేఖల విషయమై విచారింపబడినవారి సూచనల ప్రకారం జిల్లాసంఘపక్షమున తాలూకా ముఖ్యస్థానమునందు క్రిందపేర్కొనిన న్యాయవాదులు ఉచిత న్యాయవాదముకై ఏర్పరుపబడినారు

శ్రీయుతులు పులిజాల రంగారావు, యం నారాయణరెడ్డి జిల్లాసంఘ (అధ్యక్షులు) పి బుచ్చిరెడ్డిగార్లు—నల్లగొండ బి వెంకటరావు, పి సోమయ్య, రామచంద్రారెడ్డిగార్లు—హుజూరునగరం. కొండల్‌రావు, లక్ష్మీనృసింహారెడ్డిగార్లు—దేవరకొండ ఆత్మారాం, డి మట్టపల్లిరావుగార్లు—జనగామ శేషగిరిరావు, పన్నాలవెంకట రాంరెడ్డిగార్లు—భోనగిరి డి రంగారావు, కె. రామలక్ష్మయ్యగార్లు—మిర్యాలగూడెం

ఉచిత న్యాయసహాయముకోరువారు తాలూకా ప్రతినిధులవద్దరికవెళ్లి, వారిసహాయమున అవసరమున్న కాగితముల నకళ్లుతీసుకొని, కేసువిషయమైన ముఖ్యవిషయములు నోటుచేయించి, వికాలతునామాపై దస్కతుచేసి, నకళ్ళయుక్తం జిల్లాసంఘ కార్యదర్శులకుగాని లేక పులిజాల వేంకట రంగారావుగారిపేరగాని పంపవలయును, దీనిపై ఉపసంఘసభ్యులు తగుచర్య సకాలమునందు తీసుకొందురు ప్రతిమురాఫాకు గు(౬)లు ఖర్చులబాబతు పంపవలసియుండును

అన్యాయము జరిగిన రైతులు తాలూకాసహాయ న్యాయవాదులద్వారాకాని లేక నేరుగా జిల్లాసంఘ కార్యదర్శులద్వారా కాని తమ యవసరమైన సహాయము పొందవచ్చును

ఇట్లు
కార్యదర్శి

ఛాయనిభావించితిమి కావలసినయెడల యెన్నియో నిదర్శనములు జూపుటకు సంసిద్ధులము

ఇట్లు విన్నవించువారు

ఎదుగని నారాయణ
(యువజనసంఘ అధ్యక్షులు)

గాదె రామదాసు
(యువజనసంఘ కార్యదర్శి)

పి. పి. లింగయ్యగుప్త
(సహాయ కార్యదర్శి)

పొద్దుటూరి లింగయ్యగుప్త

యదగని సోమాజి

చామల రాజయ్య

లక్ష్మీకాంతారెడ్డి.

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రింది విషయములను గూర్చిమాకు చేరిన వ్రాతలను ప్రకటించజాలనందుకు విచారపడుచున్నాము —

౧ మాచవరపాలకం గ్రామాలకుష్టి ప్రతాపసంగరం రైతులకొరలు (వ్రాత స్పష్టముగా తెలియుటలేదు

౨ ధర్మప్రబోధము (పద్యాలు ప్రకటించుటలేదు)

౩ సనాతనధర్మగీతము

౪, మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదర్ వారి స్మారకపం. క్తులు (పద్యాలు)

౫, సర్ మహారాజా కిషన్ ప్రసాదు బహదరుగారి స్మరణ (పద్యాలు)

౬, ఖమ్మంతాలూకాలోని చెరువుమాధవరములో పోలీసు దౌర్జన్యము.

౭ నల్లగొండతాలూకాలోని పెర్క కొండవరంలో పోలీసు దౌర్జన్యము

౮ వైరాతిసున్నతాలు

౯ ౧౦ గ్రామాధికారి తప్పనిమురుసా?

౧౦. మహారాజా ప్రసాద్ గారిని గూర్చిన పద్యాలు

౧౧ జనగామలో జువ్వా- పోలీసువారి అశ్రద్ధ

౧౨. మల్కాపురం ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘమునకు చందాలివ్వనందుకు తాలూకా అధికారి హెచ్చరిక

౧౩ ఇల్లెందుతాలూకాలోని ముచ్చర్ల గ్రామంఅధికారిపై ఆరోపణ

౧౪ మహబూబునగర్ సందల్ జాతరలో కుర్వవాండ్లవ్యాపారానికి ఆటంకాలు

౧౫ లక్కారంలో ఆంధ్రోద్యమప్రచారము (వార్తపై విలేఖరి సంతకముగాని, పత్తాగాని లేదు

౧౬ హిందూవివాహ బిల్లుప్యాసు కాలేదు. సంస్కర్తల దుష్ప్రచారము

౧౭ "లోకమఖిలషింమనది రజస్వలా పూర్వవివాహమా" లేక రజస్వలానంతర వివాహమా!" అను వ్యాసము

౧౮ విశ్వకర్మశాఖాసంఘ వ్యవహారము

౧౯ షాబాద్‌తాలూకా, కుక్కలూరు గ్రామము అనంతారెడ్డి పటేలునుగూర్చినవార్త

౨౦. విద్యావనం వార్షికనివేదిక ౧౯౩౯-౪౦

శ్రీవిజ్ఞాన నికేతనము

ఖమ్మంమెట్టు, జూను ౫

ది ౫-౬-౧౯౪౦న ఉదయం ౧౦గం॥ల నికేతనపు పాలకసంఘము సమావేశమైనది పత్రికలను నికేతనమునకు ఉచితముగానిచ్చు దాతలకును, ఈలోపల పుస్తకములనిచ్చిన ఈక్రిందిమహాశయులకును కృతజ్ఞతావందనములు సమర్పించనైనది

పసుమర్తి వెంకటలక్ష్మయ్యగారు ౧౦రూ॥ల విలువగల పుస్తకములు. ఆకుల పూర్ణానందంగారు ౧౫రూ॥ల విలువగల పుస్తకములు, జ్వాల సాంబశివగారు ౫రూ॥ల విలువగల పుస్తకములు శరం నరసింహం అండ్ సన్ ౧౨రూ॥ల విలువగల పుస్తకములు.

కార్యవర్గము

శ్రీ కోమలవిశ్వనాథంగారిని సహాయకార్యదర్శిగను ఈక్రిందివారిని కార్యనిర్వాహక సభ్యులుగను ఎన్నుకొననైనది

౧ కొరుమూరు సుబ్బారావు, ౨ గేల్లా కేశవరావు, ౩ బి వి గంగారెడ్డి ౪ టి, లక్ష్మయ్యగుప్త, ౫ మిట్టపల్లి నరసింహంగారు

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర జ్యేష్ఠ శు॥౧౨

సోమవారము

హిందూస్థానము - యుద్ధము.

యుద్ధము మహాజ్వాలవలె యూరోపుఖండ మంతటను అంటుకొని పోయినది. ఇటలీ తటాలున యుద్ధములోదిగబడెను. హిట్లరు జయము పొందుచున్నాడు, వచ్చేలూటీలో భాగము పంచుకుందాము అనే యుద్దేశము తప్ప వేరు యుద్దేశము కనబడదు. హిట్లరు బలాన్ని నమ్మి ఇటలీ యుద్ధములో దిగనేకాని తనబలమేమిన్నీ కానరాదు. యుద్ధములో దిగనోలేదో అప్పుడే ౨౭ ఇటలీ ఓడలను మిత్రమండలివారు ధ్వంసము చేసినారు. ఇది తగిన శాస్తియే. అయితే యేది యెట్లున్నను ఇటలీ యుద్ధములో దిగుటవలన రంగము మరింత విస్తరించుకొనిపోయెను. మధ్యధరా సముద్రమంతయు రణరంగమయ్యెను. తుదకు ఏడెన్ వరకు యుద్ధము వ్యాపించినది. అనగా ఇండియాకు చాల సమీపముగా నచ్చెనన్నమాట.

అయితే హిందూస్థానమునకును యూరోపు యుద్ధానికిని సంబంధమేమి? హిందూస్థానమువారు ఒకరికి గులాములే కదా? యజమానులెవరైతేనేమి? ఈనాడు ఇంగ్లీషువారు రేపు జర్మనువారు! అంతే కదా భేదము!! అని కొందరు జనులు అనుకొంటున్నారని మద్రాసు గవర్నరంతటి మహావ్యక్తియే ప్రకటించెను. ఇంగ్లీషువారోడిపోతే హిందూస్థానానికి కలిగే నష్టాన్ని మద్రాసు గవర్నరుగారు బాగుగా స్పష్టముగా వ్యక్తపరచినారు. జర్మనువారు మొట్టమొదటిగా అత్యంతామూల్యమైన ఈ దేశాన్ని పట్టుకొని తీరుదురనియు, అప్పుడు స్వాతంత్ర్యము గీతంత్ర్యము అన్నమాటలు భారతీయులు మాట్లాడజాలరనియు, రాక్షసరాజ్యము రాక్షసకృత్యాలే మీకు దొరికే ఫలితాలనియు అర్థమువచ్చే పద్ధతిలో మద్రాసు గవర్నరుగారు మాట్లాడినారు. వారి భావాలలో అసమంజసమగు మాట ఒక్కటికూడలేదు అంతయు అక్షరాల నిజమే. ఇంగ్లీషువారు స్వాతంత్ర్యప్రియులు శాంతిప్రియులు. అధర్మానికి భయపడేవారు. కాఠిన్యము, రాక్షసత్వము వారిజాతిలో లేనిగుణాలు. కావున మన మెప్పటికైనను ఇంగ్లీషువారి విజయాన్నే కోరుట మంచిది, లాభకరము, క్షేమకరము. కాని భారతీయుడు అధాయకుడుకాడు, విధాయకుడుకాడు, కూటికగుడ్డకు లేనివాడు, నిరాయుధుడు దుర్బలుడు, నిరక్షరాస్యుడు. ఇట్టి దరిద్రనారాయణుని భక్తుడైన యీ కుచేలుడు ఏమిచేయగలడు ఏనుగు ఎత్తుబడితే ఎలుకలు లేపగలవా? మనము ఏమిచేయగలము? చేతనైనపని యేమంటే దినమున్నూ సమాజాలలోను, సంధ్యావందనములలోను మిత్రమండలివారికి జయము కలిగించుమా అని పరమేశ్వరుని ప్రార్థించగలము.

మన రాజులు సాయముచేయుచున్నారు. ~ములు చందా లిచ్చుకొనుచున్నారు. అభిలాషలైనవారు యుద్ధములోభటులుగా చేరుచున్నారు. అందరును మన ప్రభువుల హితవిశ్వాసములోనున్నారు. శక్తివంచన లేకుండా మాకు మిగిలిన శక్తి నంతయు వినియోగించి సహాయము చేయగలమని భారతీయులందరును వాగ్దానములు చేయుచున్నారు.

అయినను భారతదేశ మింకను ఎంతపూర్తిగా సహాయము చేయవలెనో ఆమేరకు సహాయముచేయుట లేదని స్పష్టముగా కనబడుచున్నది కాంగ్రెసువారొకప్రక్క ముక్కరించుకొని కూర్చున్నారు. "మాకేమిలాభము? మా గులామితనాన్ని గట్టిపరచుటకు సహాయముచేయవలెనా?" అని ఒకనాయకుడు "మేము గులాములుగా నున్నంతకాలము యూరోపులో ఏమి ప్రళయము జరిగితే మాకేమిపట్టిందయ్యా - అని ఒకనాయకుడు. మాకు సంపూర్ణస్వాతంత్ర్యమిచ్చే వరకు మేముకదలనేకదలము- అనిఒకరు. ఈప్రకారముగా ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుచున్నారు. ౧౯౧౪ నాటి యుద్ధములో మహాత్మాగాంధిగారు స్వయముగా యుద్ధభటులను సమకూర్చి చందాలు ప్రోగుచేసి సహాయపడియుండిరి. ఈనాడు వారు సత్యాగ్రహ సంరంభపు ఏర్పాట్లలో మునిగియున్నారు ఇది కాంగ్రెసు ధోరణి.

ముస్లింలీగుకూడా మరొకదిక్కు ముక్కరించుకొని కూర్చున్నది. మా షరతులను ఒప్పుకుంటారా లేదా? అనే ప్రశ్న మొదట వేయుచున్నారు వారి షరతులు అపురూపపు ఎగ్గులు. మరియు దేశములో సోషలిస్టులనియు, ఫార్వర్డ్ బ్లాకువారనియు, కార్మిక వర్గమువారనియు, కసానుసంఘమువారనియు, ఎన్నెన్నో సంఘాలున్నవికదా ఇవి రాజ్య యుద్ధసహాయవిషయములో ఏమియు శ్రద్ధ చూపకపోయెను. అందుచేతనే ౧౦ దినాల క్రిందట వైస్రాయిగారు భారతీయులలో ఏకమత్యము, ఉత్సాహము పెంపొందవలెను అని సెలవిచ్చిరి.

బ్రిటిషువారును దేశమందలి రాజకీయ సంఘాలలో ముఖ్యమైనదగు కాంగ్రెసుతో సంప్రతించుటకు చాల ప్రయత్నాలు చేయుచున్నారు మన అదృష్టమువలన యీ విషయములో ఉత్తములైన వైస్రాయిగారులభించినారు వారు సరసులు, ఉదారులు, [illegible] కలవారు అని [illegible] మనము తెలుసుకొని యున్నాము వారు తమశక్తికొలది [illegible] శమును ఏకము ఖమునకు తెచ్చుట ప్రయత్నము చేయుచున్నారు. కాని ఇటీవలలో పార్లమెంటులో ఇండియా కార్యదర్శిగారు [illegible] వేయ అభిప్రాయము సమ్మతిం [illegible] వానిలో యో [illegible] ఏకారణముచేతనైతేనేమి వారు మారిపోయి వారి [illegible] ములో [illegible]

> ## లేడీ హైదరీగారి మరణము
>
> —
>
> హై. ఆ. సర్ అక్బర్ హైదరీగారి సతీమణియగు లేడీ హైదరీగారు ౧౧ జూన్ నాటి ఉదయము ౮-౩౦ గంటలకు మరణించిరని తెలుపుటకు మాకత్యంత విచారముకలుగుచున్నది. లేడీ హైదరీగారి ఆత్మకు శాంతికలుగుటకై ప్రార్థించుచున్నాము. వారి వియోగముచే తీర్పరాని నష్టమునుపొంది విచారసాగరమున మునిగిన శ్రీ హై.ఆ. సర్ అక్బర్ హైదరీగారికి మా హృదయపూర్వకమైన సానుభూతిని తెలుపుకొనుచున్నాము. లేడీ హైదరీగారు ఆదర్శపత్నిగానుండెననియు వారు తమభర్తగారి ఆరోగ్యమును నిరంతరము విచారించుకొనుచుండిరనియు, చాలమందికి తెలియకపోవచ్చును. లేడీహైదరీగారు ప్రజాహితసంస్థలలో చాల శ్రద్ధవహించి అపారమైనసహాయము చేయుచుండిరి. వారు ముఖ్యముగా స్త్రీజనోద్యమములయెడ మంచిశ్రద్ధకలిగియుండిరి. హైద్రాబాదులోజరిగిన మహిళాసభలకు అధ్యక్షులుగా నుండిరి. యుద్ధమురాగానే యుద్ధనిధికై వారు ప్రత్యేకముగా కృషిచేసిరి. వారి భావములు ఉత్తమమైనవిగా నుండెననుటకు వారియుపన్యాసములే సాక్ష్యముగానున్నవి స్త్రీ జనోద్యమమునకు లేడీగారి మరణము వలన అపారనష్టము కలిగినదనుటలో సందేహములేదు. ముఖ్యముగా హైదరాబాదురాష్ట్రస్త్రీలకు తీరనినష్టముకలిగినది. లేడీ హైదరీగారి యాత్మకు దేవుడు శాంతిని ప్రసాదించుగాక!

ఎక్కువ సానుభూతికరమగు పద్ధతిపైన అభిప్రాయ ప్రకటనములు గావించిన [illegible] పాఠకులకు బాగుగా తెలియును. గత గురువారమునాడు వారు మరల ఒక పత్రికాప్రతినిధితో మాట్లాడుచు సెలవిచ్చిన మాటలను వేరుగా ప్రకటించినాము దానిని చూచిన పిమ్మట త్వరలో అనగా కొన్నిదినాలలోనే భారతదేశంలోని ముఖ్యరాజకీయ సంస్థలకును బ్రిటిషుప్రభుత్వానికినితృప్తికరమగుసమాధానము కలుగవచ్చునను సూచనలు బాగుగాకనబడుచున్నవి. అది చాలాఅవసర [illegible] భారతదేశము స్వ[illegible] [illegible], నెహ్రూ, జిన్నాలవంటి నా[illegible] మనస్ఫూర్తితో యుద్ధ [illegible] దేశమంతటను ప్రచారము [illegible], యుద్ధముయొక్క స్వరూపము [illegible] మారిపోగలదనిగట్టిగా [illegible] ఆ సుదినము [illegible] ప్రతిక్షణమును నిరీక్షించుచున్నాము

—

సనాతనధర్మ సభలు

—

[illegible]రాయంపేట

(విలేఖరి)

[illegible] రామాయంపేటలో సనాతనధర్మ మహాసభా ప్రచారకపండితులు ధర్మ [illegible] శ్రీపన్న జగద్గురు శంకరాచార్యస్వాములవారిచే పంపబడిన శ్రీవారి యాస్థానపండితులు బ్ర॥ అంబటిపూడి నరసింహశాస్త్రిగారిచే సనాతనధర్మ శాఖా సభాస్థాపనము గావింపబడెను తరువాత "హైదరాబాదు [illegible] కౌన్సిలులో ప్రవేశపెట్టబడిన హిందూకన్యావివాహ నిషేధశాసనము సనాతనధర్మ బాధకమనియు, హిందూమతాచారవిరుద్ధమనియు కావున నీబిల్లును త్రోసివేయవలసినదిగా మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారిని ప్రార్థించవలసినది" అనుతీర్మానము ఆమోదింపబడెను.

అల్లాదుర్గం

(ఒక విలేఖరి)

తేది ౩-౬-౪౦ అల్లాదుర్గమునందు శ్రీయుత శేషారెడ్డి దొరగారి అధ్యక్షతన సాయంత్రము ౫ గంటలసమయమున నొక సమావేశము జరిగెను ౩౦౦ మంది సమావేశములో పాల్గొనిరి సనాతనసంఘ గౌరవప్రచారకులగు శ్రీయుత బ్ర॥ హస్తాల ౧౦౦ నరసింహశాస్త్రి, రావికోటి విఠల్ శాస్త్రి, (శంకరంపేట)గార్లు కన్యావివాహము ను సమర్థించుచు నుపన్యసించిరి అనంతరం లక్ష్మీనారాయణశర్మగారు హిందూబాల్యవివాహము వలన కలుగునష్టములను తెలుపుచు మతస్వాతంత్ర్యమునకు భంగకరమనియు సనాతనధర్మము వేదశాస్త్రయుక్తమగుటచే దీనికి శాసనమవసరమనియు నొకతీర్మానము నాపాదించిరి. వెంటనే సభికులందరు నీతీర్మానము నత్యుత్సాహముతో నంగీకరించుచు మహజరునామాలపైన వెంటనే ౧౫౦మంది సంతకముచేసిరి

హైదరాబాదు స్టేటుసనాతనధర్మసభ
కార్యదర్శి
విరూపాక్ష, అల్లాదుర్గం

వర్షపు నష్టాల పేరీలు

—

అమరాబాదు అమ్రాబాదు

పూర్వమీగ్రామములో తహసీలు, మున్సఫీ కచేరీలుండెను. ఇచ్చటినుండి మార్చి ఒక సంవత్సరమునకు అచ్చంపేటలో ఏర్పాటు చేయబడెను ప్రస్తుతము మున్ననూరులో ఈకచేరీలుస్థాపించుటకై అక్కడి ప్రజలు పాటుపడుచున్నారు ఎందుకనగా కచేరీలకై నిర్మించినసౌధములు సిద్ధముగానున్నవట,

మొన్నఇచ్చట (౨౮)నాలుపెట్ల వర్షము కురిసినది కుర్వమీదిచెర్వులు పంటలన్ని తెగిపోయినవి ఈతేదికి వర్షము ఇంతేనుకునుఎన్నడుచూడవట్లుగా ఇచ్చటిప్రజ అనుకొనుచున్నారు కుర్వపై త్రోవబ్రహ్మగుండముదగ్గర రెండుఫర్లాంగులుఒకచో రెండుఫర్లాంగులు మరొకచో, తెగిపోయి మోటర్లునడుచుటకు వీలులేకుండగావున్నది కొనునసే సర్కారిబస్సు కుర్వక్రింద చంద్రవాగువలకేపోయిఆగుచున్నది అచ్చటినుండి ఈగ్రామమునకుబోవుప్రయాణీకులు బండిపై పోవలసియుండును. మెట్టుకుఈబస్సు ఆగిపోవుటచే ప్రయాణీకులకు మిగులప్రయాసయే ఆ తెగినస్థలములలోవంతెనతయారుచేయుటకు సర్కారువారు అనుమతియొసంగినారట పనిప్రారంభింప ప్రయత్నములు జరుగుచున్నవి నెలలో తయారుకాగలవని నా యూహ

కోదండరామస్వామి దేవాలయము

ఈగ్రామములో ఈదేవాలయము సనాతనమైనది దేవాలయపుస్థాపనాచార్యులు శ్రీమాన్ తిరుమల రామానుజాచార్యులవారు, మరివారి సోదరులుండేవారు వీరిదిక్కునుండి రామానుజయ్యపూజారిగావుండెను శ్రీవారిపేర పూర్వము బండారుపల్లి అగ్రహారముండెడిది ఆదిసర్కారిలోకిలిసిపోయినదికాని ప్రస్తుతము సం॥౧౫ యూ పాయీలమాఫున్నది నలుబది సంవత్సరములనుండి దేవాలయముజీర్ణస్థితిలోఉంచి శ్రీవారియుత్సవము [illegible]పబడియుండెను శ్రీవారిబ్రహ్మోత్సవము జరిపించుటకై శ్రీమాన్ రాఘవాచార్యులవారి రెండవ కుమారులగు శ్రీమాన్ రామాచార్యులవారును రా॥ వెల్దంశీతయ్యగారు మిగులప్రయాసజెంది నాలుగుసంవత్సరములవరకు కార్యాయిచేసి శ్రీఈశ్వరనామసం॥ చైత్రశుద్ధలవరకు సర్కారువారిఅనుమతినిపొంది వ్యాపారస్థులు మొదలగు గ్రామాభిమానులతో చందాలనుప్రోగుచేసి ఇదేసంవత్సరపు చైత్రశుద్ధలు మొదలుకొని చైత్రశుద్ధనెల వఱకు కడువైభవముతో ఉత్సవముజరిపిరి ఇప్పటికిని శ్రీవారిఉత్సవము ప్రతిసంవత్సరము నిరాటంకంగా జరుగుచున్నది.

ఈదేవాలయపు అర్చకులవారగు శ్రీమాన్ రామాచార్యులవారు ఈదేవాలయపు కొద్దిమాన్యమునకనిపెట్టుకొని ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండురెండుగంటలు శ్రీవారిపూజాకైంకర్యములు భక్తిశ్రద్ధలతోనెరవేరుస్తూ వారిజీవితము కడు ప్రయాసతో గడుపుకొనుచున్నారు, ప్రతిరోజు ఆరాధనజరుపుటయేకాక, దసరా, జన్మాష్టమి మున్నగు గొప్పగొప్పపండుగలయందుసైతము శ్రీవారిసేవ బాజాబజంత్రీలతో సహా ఊరేగింపుచున్నారు ఈసేవలో గ్రామాధికారులేకాక గ్రామాభిమానులందరు భక్తిశ్రద్ధలతో భజనజేయుచుందురు గ్రామస్థులందరు శ్రద్ధగల్గి అర్చకులవారికి తగుసహాయముచేస్తు శ్రీవారిపూజ నిరాటంకంగా జరుపుచుండవలెను

ఈదేవాలయపుఎదుట ఒకగొప్ప కోనేరు జీర్ణస్థితిలోవున్నది గ్రామాభిమానులు శ్రద్ధవహించిన ఆదిబాగుపడునవుటకు అవకాశమున్నది

ఈదేవాలయమునకు ఉత్తరభాగములో ఒక పురాతనశివాలయముగలదు అదిమిక్కిలి జీర్ణస్థితిలోనున్నది దీనినిఅర్చకులో సేవారెవ్వరు లేక అస్థితిలోనేయున్నది నూతన దేవాలయమును కట్టించుటకు శక్తిగాని దైవులు తగుశ్రద్ధవహించి ఈదేవాలయమును పునరుద్ధరించిన బాగుండునని తోచుచున్నది. ఈ దేవాలయము పునర్నిర్మాణమునకై శ్రీమాన్ రామాచార్యులవారివంటిపూజారులవసరము

—

దేవాలయముయొక్క దుర్వినియోగము

—

అవ్వల్ తాలూకాదారుగారికి దరఖాస్తుయత్నము

—

(విలేఖరి)

బాలానగరం, (ఆత్రాఫుబల్దాజిల్లా)

౧౨-౬-౪౦

హైదరాబాదుకు (౩౦) మైళ్లదూరమున బాలానగరము రైల్వేస్టేషన్ గలదు బాలానగరం జనూబీతాలూకా ఆత్రాఫుబల్దా జిల్లాలో చేరినది, ఈ గ్రామమును ౧౨౦ సంవత్సరములక్రింద రాజా చందూలాలుగారి పుత్రులు బాల్‌చంద్రుడుగారు కట్టించిరి గ్రామమునకు అరమైలుదూరమున రైల్వేస్టేషనుకు సమీపమున నొక లక్ష్మీనారాయణస్వామి యాలయముగలదు ఈ దేవాలయము ౧౨౩౬ వ ఫసలీలో శ్రీ రాజా బాలచంద్రుడుగారిచే నిర్మింపబడెను ఈ ఆలయప్రాకారములోపల నొక శివాలయముగూడాగలదు. లక్ష్మీనారాయణస్వామి యాలయమున పూజకై ఆత్రాఫుబల్దా తాలూకుదారీనుంచి నెలకు పది రూపాయలచొప్పున సంవత్సరమునకు ౧౨౦ నూట ఇరువదిరూపాయలు అగము గోపాలాచార్యులకు ఇవ్వబడుచున్నవి ఇతడుమిక్కిలి అమాయకుడును, ఎదురు మాటాడజాలనివాడు,

శివాలయమునకు పూజ పునస్కారములు లేక శిథిలావస్థలో యుండుటనుజూచి, శ్రీ నందిగామ వెంకటనారాయణరెడ్డిగారు బాలానగరం సాహుకార్లు మొదలగువారిని ప్రోత్సహించి నిత్యపూజకు కావలసినయేర్పాట్లు జేయించి మూడు సంవత్సరములు గావచ్చెను

ప్రస్తుతాంశమేమంటే బాలానగరం పట్వారీగారగు గోపాలరావు పంతులవారు ఈదేవాలయముప్రక్కనే నొకతోటను బెట్టి పదిసంవత్సరములు దాటెను తోటను వెట్టినప్పటినుండి క్రమేణ దేవాలయభాగములను తమసొంతఅవసరములకై వాడ మొదలిడిరి. పూజారి ఆక్షేపణలకు ఫలితము జమాబందితంటాలు మొదలగునవి గలిగినవి. రథశాలను రావుగారు పశుశాలగా నుపయోగించుచున్నారు దేవాలయము లోపలనుండు హోమశాలలో పిడకలు, తాళ్ళు, తొండెములు, నాగళ్ళు, గుంటకలు, బండిగిర్రలు నార, వంటచెరుకులు. మొదలగునవి పైకప్పుకు అనుకుటుల బెట్టియుండిరి. గతబుధవారం వైశాఖ శు॥ అష్టమినాడు సాయంకాలమైదుగంటల తరువాత యీసామాను తెటులో నిప్పంటుకొని హోమశాలను నేలమట్టము చేసినవి హోమశాలలో వుండిన శిథిలమైన రథముకూడా భస్మమైపోయినది పూజారి, ప్రజలు నిప్పునార్పుటకు వెంటనే ప్రయత్నము జేసిరి గానిలాభములేకపోయెను, కనీసము ఒక వేయిరూపాయలు నష్టము కలిగినదని అందరి యభిప్రాయము హోమశాల అగ్నిహోత్రునికి ఆహుతియైనందుకు పూజారి దేవుడ్ని చుంచుటే మాకేమైనా దండుగఇస్తేగాని లేకపోతే నీపీకలమీదికి వస్తామని పటేల్ పట్వారీలు ఏడ్చుచున్నారు

ఇంతేగాదు, యీయూరికి సమీపములోనుండు బూర్గుల మక్తేదారుగారొకరు దేవాలయములోని హండాలు మొదలగునవి తమయింటిలో పెళ్లికని ఆకవ్రతీసుకిపోయి యింతవరకు తిరిగి యివ్వలేదు యీ విషయాలన్నింటిని నొక విజ్ఞప్తిద్వారా ప్రజలు ఆత్రాఫుబల్దా అవ్వల్ తాలూకుదారుగారికి తెలుపుకొనుచున్నారని తెలియుచున్నది

—

బాల్యవివాహాలు

(ఒక విశేషరి)

వెంపటి, అమర్దాదు ౫

నేటివరకు ఈగ్రామములోగల చెఱువులు, కుంటలలో పశువులు త్రావుటకైనను నీరులేకుం డెనుగాని ౧౬ తీరునాడు కురిసినవర్షమువలన చెఱువులలోనికి పుష్కలముగా నీరువచ్చినగి క్షామభీతి జనులమనస్సునుంచి మాగమైనది!

బాల్యవివాహాలు

అగ్రవర్ణములగు బ్రాహ్మణులే బాల్యవివాహములుజేయుచుండ మేమేలయూరకుందుమని యితరవర్ణములు గజస్యలానంతర వివాహము జేయతగినవారు పెక్కుమంది బాల్యవివాహములు ని రాఘాటముగ జేసిరి

గ్రంథాలయము

గ్రామమందు పునరుద్ధరింపబడిన శ్రీవేణుగోపాల గ్రంథాలయము సుషుప్తిచే గాఢనిద్ర యందు మునింగియున్నది నిలయమును గెలిచి యుంచినను వచ్చువారును చందాలొసుచున్న గ్రంథాలయస్థాపకులాదేట్లు ఉత్సాహముడాపతోడ్పడిరో వచ్చే పలువురు గ్రామజనులు చందాలొసంగి వార్తాపత్రికలు సద్గ్రంథములు తెప్పించి గ్రంథాలయమును వృద్ధికాచ్చుట వారివిధి గాయియుండలేదా! గ్రామవాసులు, ప్రముఖులు "శారద"పై కటాక్షమునుజూపుదురు గాక!

ధర్మశాల అవసరము

గ్రామములోనికి బాటసారులు ఎవరైన వచ్చిన "చావిడి" తప్ప వేరస్థలములేదు ఈగ్రామ చావిడీ బాగుండుటచే నిత్యము ఎవరోఒకరు సర్కారు ఉద్యోగస్థులు బసచేయుచుందురు గ్రామవాసులు ఏకోద్దేశులై "ధర్మశాల" నొకటేర్పరచిన అది లేనికొరతను దీర్చినవారగుటయేగాక బాటసారులకు నీడనిచ్చి చిరకీర్తిని సంపాదించినవారగుచున్నారు.

ఉస్మాన్‌గంజు ధర్మశాల

హైదరాబాదు(దక్కన్) అమర్దాదు ౧౦ రాఅమర్దాదు తేదినాడు హైదరాబాదు ఉస్మాన్‌గంజి ధర్మశాలసభ్యుల మహాసభయందు ధర్మశాలనియమావళి అంగీకరించబడినది మరియు యీసంవత్సరముకొరకు క్రిందవ్రాసిన విధముగా కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడినది

అధ్యక్షులు— వెంకటరంగారెడ్డిగారు, ఉపాధ్యక్షులు— కల్యానుమల్లుగారు, కార్యదర్శి— సీతయ్యగారు, సంయుక్తకార్యదర్శి—భగువానుదాసుగారు, కోశాధ్యక్షుడు— దాచపల్లిరామయ్యగారు, ధర్మసాలముంతజిం— దేవరాజమల్లయ్యగారు

సభ్యులు—లోకులులక్ష్మయ్య, పెద్దివెంకన్న, గులాబుచందు, రామదునివారుని, శేషాచలం పద్మాభాంతయ్య, తేలికుంట నరహరి, జక్కుల బాలయ్య బనిసిలాలు, మాడపాటి హన్మంతరావుగార్లు

యుద్ధకాలపు కఠిన చర్యలు

అకోలా జూను ౫

గతశనివారము అరెస్టుచేయబడిన ఓంకారప్రకాశ్ మెహతాగారు (నాగపూరు) నేడు భారతదేశ రక్షణనియమాలక్రింద రెండుసంవత్సరములు కఠినశిక్ష విధింపబడెను

కలకత్తా, జూను ౫

ఇటీవల శ్రద్ధానంద పార్కులో ఉపన్యసించినందులకు కమ్యూనిస్టు నాయకుడగు శ్రీ నిషిత చక్రవర్తిగారు నేడు అరెస్టు చేయబడిరి

లాహోరు, జూను —

లాహోరుజిల్లా కాంగ్రెసుకమిటి అధ్యక్షుడగు ధన్వంతరీగారు భారతదేశ రక్షణ నియమాల క్రింద అరెస్టయి లాహోరు సెంట్రల్ జైలులో నుంచబడెను రైతునాయకుడగు తేహాల్‌సింగు గారుగూడ అరెస్టుచేయబడిరి

డేరాఘాజిఖాను, జూను —

రాత్రి పోలీసులు జిల్లా కాంగ్రెసువారు ల క్యాంపులను సోదాచేసి పోలీసులు ప్రచారకు డగు శ్యామలాల్ గారిని అరెస్టుచేసిరి

పత్రికాధిపతికి సమన్సు

కలకత్తా, జూను ౫

మే ౧౪ తారీఖున విహారుబంగాళీయ విద్యార్థిసభ విషయమై ఒకవార్త ప్రచురించినందులకు బెంగాల్ జాతీయ వారపత్రిక సంపాదకుడు ముద్రాపకుడు, ప్రముఖ న్యాయవాదులపై భారతరక్షణ నియమాలక్రింద ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుయెదుట హాజరు కావలెనని ఉత్తరువు జారీచేయబడెను

బొంబాయి, జూను ౫

మార్క్సిస్టు గ్రూపు హిందుస్థానులకు సంబంధించిన యిరువురు డిఫెన్సుఆక్టుక్రింద అరెస్టు చేయబడిరి వారి కార్యాలయములు సోదాచే

అబద్ధపు వదంతులచే చిక్కు పరిస్థితులు

అమృతసర్, జూను ౯

అమృతసర్ జిల్లా కాంగ్రెసు కమిటీ యాజమాన్యమున జరిగినసభలో నియమింపబడిన బోర్డు నిన్నరాత్రి సమావేశమై, అబద్ధపు పుకారులవల్ల కలవరముగలుగకుండ బహిరంగసభలు జరుపుటకును, అశాంతికలుగు సమయములందు శాంతి నెలకొల్పుటకు ఒకజాతీయదళమును ఏర్పరుచుటకును నిశ్చయించెను

లేనిపోని పుకారులమూలంగా నోట్లు తీసికొనుటకు నిరాకరించుటవలన వ్యవహారములు సాగుటకు ఇక్కడ ఇబ్బందిఏర్పడెను

నోట్లను డబ్బుగా మార్చుకొనుట కష్టతరమయ్యెను అప్పుడుప్రభుత్వాధికారులుచిల్లరమార్పిడి వసతులుకలిగించి ప్రతిష్టంభనముతొలగించిరి

ఇందూరు, జూను ౭.

పుకారుల మూలంగా మార్కెట్టు పరిస్థితులు విషమించుటవలన ఇందూర్ మార్కెట్టు మూసి వేయబడినది.

యబడి జాతకములు, సైక్లోస్టైలు యంత్రములు తీసికొనిపోబడెను యిరువురును జామీనుపై విడుదల చేయబడిరి

కలకత్తా, జూను ౫

సెరాంపూరు, హుగ్లీలలో పోలీసులు బెంగాల్ కాంగ్రెసు కమిటీ (వామపక్షము) కార్యాలయములను సోదాచేసి కొన్ని కరపత్రములను తీసికొనిపోయిరి,

కొన్ని సమాధానాలు

ప్రభుత్వ ప్రకటనశాఖవారు మేము అప్పుడప్పుడువ్రాసిన సంపాదకీయములనుగురించి విచారణచేయించుకొని కొన్నిసమాధానాలు మాకు ప్రకటనార్థము పంపినారు, వారిశ్రద్ధ అభినందనీయము పాఠకులు వారిసమాధానాలను గమనింపగలరు

౧ వ్యవసాయశాఖ విషయమైనదానిగురించి యిట్లు ప్రకటన శాఖవారు వ్రాసినారు

తమ ఏప్రెల్ ౧౫రంనాటి సంపాదకీయములో రైతులకు ముల్కీభాషలో తెలుపు కరపత్రాలను పంచిపెట్టవలెనని వ్రాసినారు వ్యవసాయ శాఖవారివేసవిలోని అనుభవములో చూచితే కరపత్రాలు "వర్నాక్యులర్" లో మేలైన పంటలగురించి ముద్రించి పంచిపెట్టినారనియున్నది. ఈ పయుక్తమగు కరపత్రాలన్నీ తెలుగు, మరాటీ కన్నడీ ముల్కీభాషలలో ముద్రింపబడుచున్నవి

తెగుళ్లకు సరియగుచికిత్సలు కనుగొనబడలేదని వ్రాసినారు నివేదిక పరిశీలించినచో అందు జొన్నకాటుక తెగులుకు గంధకంపొడి మొదలైనవి వ్రాసినారు. రోగాలను విచారించుటకొక ఉద్యోగి ఏర్పాటైనాడు కొంత మంచిపనికూడా అయింది పంటపురుగులనుఆముదపుకీటకాలగురించి సూచించినారు మొదలగు

జాగీర్లలో వ్యవసాయశాఖ పనిచేయుచున్నదా అని విచారించినారు, అన్నిజిల్లాలకు అధికారుల నేర్పాటుచేసియున్నారు వారు అన్నితావులలో పనిచేయుచున్నారు అగ్రహార బాధ్యతపైన జాగీరురైతులకు తగువిలుగూడ ఇయ్యబడుచున్నవి

నిజాంరైల్వేనుగురించిన మాసంపాదకీయముపై ప్రకటనశాఖవారు క్రింది సమాధానమిచ్చినారు

౮ మార్చినాటిసంపాదకీయములో ఉత్తరకళ్లనుండి భద్రాచలంపోవు రైలువిషయంలో అస్సలు సంగతి యేమంటే రైలుగంటకు ౧౫ మైళ్ల వేగముతో పోవుచున్నది. మస్యస్టేషనులో అనిమ సాలుకారేపల్లిలోను ౧౦నిముసాలు యెదుకులపూడిలోను అగుతుంది కాని మీరన్నట్లు ౧౫నిముసాలనుండి౨౦నిముసాలవరకు ఆగుటలేదు

రైలుడబ్బాలు ప్రతిదినం శుభ్రపరచబడును రైలుఅధికారులు ప్రయాణీకులకు స్థలము చూపించుచుందురు రైళ్లలో టికెటురుసువిషయమై టికెటు కలెక్టర్లు రైలులో వెళ్లేచెకింగులో పెట్టినారు చెక్కింగుచేసిన ౧౦ మంది నియమాలు దాటిన గంటరపడిన స్త్రీలు అగువారికి మళ్లీ టికెట్ స్టేషనులలో నెల్లూరుబెట్టినారు ఎక్కువ్రయాణికులు సంవలుపెట్టవారు—పైగా కొన్నితావుల నీరుపాయునాకరున్నారు—

ఇంటర్ తరగతివ్వట్ల దిగువతరగతి దెబ్బలతో లునుకావున మాకునష్టంకావున అవియేర్పాటుచెయ పీలలేదు—

౩. కొత్తగూడెం కొలరీలవిషయములో ౭ మార్చినాటిపత్రికలోని ప్రశ్నకుసమాధానానికై మాకుజెటునోట్లున్ను గనులశాఖల నివేదికలను చూడండి అని జవాబిచ్చినారు—

యుద్ధకాలపు కఠినచర్యలు

అలహాబాదు జూను ౧౦

కొంతకాలపు జాగ్రత్తలు మరువని నేడు ప్రతాపగడ్ జిల్లాలో పోలీసువారు అరస్టుచేసి తీసుకొనిపోయిరి

కలకత్తా ట్రాంవే కంపెనీ కార్మికుల సంఘము కార్యదర్శి కన్నయలాలు పత్రిగారిని నేడు కలకత్తాలో అరస్టుచేసిరి

బెంగాలు లేబరు పార్టీ బారకపూరు కార్మిక సంఘము కార్యదర్శి గోవింద సర్కారుగారికి ౪౮ గంటలలో కలకత్తానగరమును వదలిపోవాలి. హౌరా, హుగ్లీ అనంతపాలెం ఉత్తరువుజారీ చేయబడెను అని నేడు నోటీసు పంపిరి,

---

బిదరు ఘోరాల విచారణ

బిదరుఅల్లరుల కేసుయొక్క విచారణ సాగుచున్నది కొత్వాలుఅనునతడు పోలీసు పక్షాన సాక్ష్యమిచ్చుచు తాను విఠల్‌దాసు నౌకరునని యు, తనను కొందరుకొట్టిరనియు, కొట్టినవారిని గుర్తుపట్టగలననియు వారు లాఠీలతో కొట్టిరనియు తాను మూర్ఛపోయిననియు ఆసుపత్రిలో ౨౫దినాలు చికిత్స పొందెననియు చెప్పెను, అద్దుసవాళ్ళలో అతడు తనను కొట్టినవారి ఉనుపులనుపట్టి వారు ముసల్మానులనియు, తాను దెబ్బలుతిన్న ఏడెనిమిదినాలతర్వాత పోలీసువారు వచ్చి తనవాఙ్మూలము తీసికొనిరనియు తనయజమానికిని గుమాస్తాలకును విరోధము యున్నదనియు, తన్నుకొట్టినవారిని జెయిలుకు పంపవలెనని తాను కోరుచుంటినియు చెప్పెను

తర్వాత ఒకపోలీసుజవాను సాక్ష్యముగా కోర్టుకు వచ్చెను అల్లరిలో ప్రధానపాత్రధారులైన నలుగురుగురిని అతడుగుర్తించి చూపించెను ౨౦౦, ౩౦౦మందివరకు అల్లరిచేసిరనియు అందులో ౨౫మంది గంజిపైపోయిరనియు అందు మహమ్మద్‌ఖాన్ అనువాడు కిరసనాయిలును మకానులపై చల్లగ మాచిసేనియు మహమ్మదుహనీఫ్ అనువాడు అంటుపెట్టెననియు సాక్ష్యమిచ్చెను.

(౨వ పేజీమీదుగా)

ఇటలీపై ఈజిప్టువైఖరి

ఇటలీవారు ఈజిప్టుకు ఏదో అంత్యసందేశము నిచ్చినట్లు జూను ౧౦వ తేదినాటి ఒక వార్తలో గలదు. జర్మనీ ఈ ప్రెసిడెంటు జూను ౧౩వ తేది సమావేశమై బ్రిటిషువారికిని ఈజిప్టునకుగల సంధిప్రకారము ఈజిప్టు మిత్రమండలివారికి తోడ్పడుచుండవలెనను తీర్మానము ఆమోదించెను.

ఇటలీయెడ తుర్కీ వైఖరి

తుర్కీదేశములో అంకారాలో జూను ౧౧వ తేదినాడు ఉదయము పీపుల్సుపార్టీ ప్రతినిధుల సభజరిగెను మధ్యాహ్నము తుర్కీపార్లమెంటు సమావేశము జరిగెను అందు ఇటలీయెడ తుర్కీవైఖరియెట్లుండవలెననునది చర్చించబడెను, ఇటలీ హృదయములో ఆశయమేమి, ఇరుగుపొరుగు దేశముల ముఖ్యముగా తననానుకొనియున్న రాష్ట్రాలయొక్క వైఖరియేమి అను ప్రశ్నలు ఆయా చర్చింపబడెను మొత్తముమీద తుర్కీ ఒప్పందము సక్రమముగా నెరవేర్చెను అనుమానమునున్నను, ... తుర్కీ ... నిగ్రహించుకొనవలెనని ... తుర్కీ ... జూను ౧౦వ తేదినాడు ... లక్షలవ్యాపారము ... చేసికొన్నది, కానీ తుర్కీలో ... చేర్చుకొనుట జరుగుచునేయున్నది జూను ౧౦వ తేది 'తుర్కీలో కొన్నితరగతుల సేనలు పనిలోకిపిలువబడెను

స్పెయిను వైఖరి

స్పెయిను ప్రభుత్వముజైఖరి ఎట్టిదో అధికారరీత్యా తెలియలేదు. కాని స్పెయినులోని పత్రికలు మిత్రమండలియెడ స్పెయిను గౌరవమే కలిగియుండునవియు కాని స్పెయినుకు పూర్వపు అంతర్యుద్ధములో తోడ్పడి జర్మని, ఇటలీదేశములయెడ ... అభిమానమును దాచుకొనజాలదనియు వ్యాఖ్యానమును వ్రాసినవి

జపాను వైఖరి

జపాను యొక్క అంతరంగిక మంత్రివర్గము జూను౧౧వ తేది ఉదయము సమావేశమై ఇటలీ యుద్ధములో దిగుటనుగురించి చర్చించిరి తాము ... తో తృప్తిపడెననియు, యూరోపియుద్ధములో ... ప్రాచ్యదేశాలకు ఈయుద్ధము వ్యాపించకుండ చేయుట ... కలుగవనియు ... సైన్యము నిశ్చయించినట్లు చెప్పుచున్నారు

రాబోవు డిసెంబరులో యుద్ధ కష్టనివృత్తి సంత

హైదరాబాదు దక్కన్ జూన్ ౧౩

మిసెస్ గిడ్నీ గారు యుద్ధకష్ట నివృత్తికొరకు సికింద్రాబాదు కంటోన్మెంటు గార్డెన్సులో రాబోవు డిసెంబరునెలలో యొక పెద్దసంత జరుపనున్నారు.

లేడీ హైదరీగారున్ను, హైదరాబాద్ వార్ రిలీఫ్ ఫండుయొక్క మహిళా సబ్ కమిటీ సభ్యులున్ను మిసెస్ గిడ్నీ గారికి వారిసాధ్యమైనంతవరకు సహాయము చేయుటకు వాగ్దానము చేసియున్నారు.

లేడీ హైదరీగారు, మహిళా సబ్ కమిటీ సభ్యులు, మిసెస్ గిడ్నీ గారి సంతలో పెట్టబోవు అంగడులకొరకు మీ శక్త్యనుసారము వస్తువులను తయారుచేసి గాని లేక; మీస్నేహితులవద్దనుండి సంగ్రహించిగాని సమకూర్చవలయునని ఈవిన్నపముద్వారా కోరుచున్నారు,

డిసెంబరునెలవరకు చాలా వ్యవధి యున్నది. కావున, తగిన శ్రద్ధ తీసికొనినయెడల సంతకు మంచిఅంగడులను తయారుచేయ వీలగును.

“హైదరాబాదు స్త్రీల అంగడుల” కై ఈ దిగువ తయారుచేయ నుద్దేశింపబడినవి.

౧, చీరల అంచులు, జరీపని, మరి యితర మయిన నాజూకు చేతిపట్టుపని.

౨. దస్తులు, తువ్వాళ్లు, తలగడా గలేబులు దుస్తులూ, లోనుగాగల సాదా పట్టుపనులు, చేతికుట్టుపనులున్ను,

౩, దుస్తులు వగయిరాలతో అలంకరింపబడిన బొమ్మలు,

౪. ఒక నాగరిపుటంగడి (ఫేషన్ స్టాల్):- చీరలు, దుస్తులూ కాలిజోళ్లూ, టోపీలు పటకాలూ, సంచీలు, వగయిరా,

౫. ఊరుగాయలూ, పచ్చళ్ళూ, మరియు ఇతరములయిన మసాలాలు,

౬, మిఠాయిలు, తినుబండారములు,

౭ వ్రాతసామాను, వంటసామానులో గాగల వివిధములయినగృహోపకరణములూ, (ఈ వస్తువులను సేకరింపవలసి యుండును. మనస్నేహితులు చాలమంది కలరు. చేరియొకవస్తువు యిచ్చినయెడల ఒకపెద్ద అంగడి తయారు కాగలదు.)

ఇదిగాక, జిల్లాలలోని సోదరీమణులు సమకూర్చిన వస్తుసముదాయముకొరకు, సూబాకు ఒక అంగడిప్రకారము, నాలుగుసూబాలకు నాలుగు అంగడులను పెట్టవలెనన్నది మా అభిప్రాయము;

ప్రతి యంగడియు కొంతమంది సోదరీమణుల గుంపుచే నిర్వహింపబడును వీరిపేరులు ముందుముందు ప్రకటింపబడును. ఈలోగా, పైనచెప్పబడిన అంగడులలో దేనినయినా నిర్వహించుటలో మీరు సహాయ పడదలచినట్లయిన లేక పైనపేర్కొనబడిన అంగడులుకాక ఇంకొయేమయినా అంగడులను పెట్టువిషయములో గాని, లేక ధనాకర్షణీయములగు మరికొన్ని విధానముల విషయములో కాని, మీకేమయిన యూహలు తోచిన యెడల దయయుంచి మాకు వ్రాయప్రార్థితము.

మిసెస్ గిడ్నీ గారి ఈప్రార్థనను సానుకూలముగ నిర్వహించుటకై మీరు తదితర హైద్రాబాదు సోదరీమణులతో కలసి పనిచేయుదురనిన్నీ, ఈ యుద్ధమువలన కలిగిన కష్టముయొక్క నివృత్తికై సంతోషముతో పనిచేయుదురనిన్నీ నమ్ముచు ఇంతటితో విరమిస్తున్నాను.

సూచన:—

మిసెస్ గిడ్నీగారి సంతలోని అంగడులకై వస్తువులు తయారుచేయడము, సమకూర్చడము, పనిలో సగము మాత్రమని మీరుజ్ఞాపకముంచి గ్రహించాలి. మిగతా సగం మీరు పంతతో దయచేసి వస్తువులనుకొని, తమాషాచేసి ఆనందిస్తే పరిపూర్తి అవుతుంది. కావున దయయుంచి సంతరోజులను అనగా ౪, ౫, ౬, ౭, డిసెంబరులను మరువవలదని ప్రార్థన. ౬వ డిసెంబరు పర్దా సోదరీమణుల కొరకు ప్రత్యేకింపబడినది.

ఇట్లు
లేడీ హైదరీ తరఫున
మీ శ్రేయోభిలాషి
లేడీ టాస్కర్.

జర్మనుల అరెస్టు

హైదరాబాదు(దక్కన్) అమర్దాదు ౭

హైదరాబాదు నగరరక్షకశాఖవారు హైదరాబాదులోనుండు ౨ జర్మనులను అరెస్టుచేసి రెసిడెన్సీకి ఒప్పచెప్పినారు. అమర్దాదు ౬వ తేదిగల ఇద్దరు జర్మన్ స్త్రీలపై కాపుదల నుంచినారు.

ఇటలీ పాదరీలపైనను సన్యాసినులపైనను కాపుదల

హైదరాబాదు(దక్కన్)అమర్దాదు ౭

ఇటలీ యుద్ధములో దిగుటవలన హైదరాబాదులోయున్న ఇటలీయులను పరిశోధించుచున్నారు. వీరలను అరెస్టుచేయుటకు ఉత్తరువుగావింపబడినవి. ఇటలీపాదరీలపైనను సన్యాసినులపైనను అరెస్టుకుబదులు నిగరానీలు యుంచబడినవి.

గురుమిట్కాల దహనము

హైదరాబాదు (దక్కన్), జూను ౧౨

గుల్బర్గాజిల్లాలోని గురుమిట్కాలలో ౧౨రదుకాణములను గుండాలు అంటుపెట్టిన విషయము కాశీనాథరావు వైద్యాగారును, సిరాజుల్ హసన్ తిర్మిజీ గారును, యం. రామచంద్రరావుగారును మున్నగువారి సంతకములతో నొకప్రకటన గావింపబడినది.

గురుమిట్కాలలోని హిందూముస్లింఅల్లరి జరిగినసంగతి చాల భీతావహమై యున్నది. అందులో ఇండ్లుతగులబెట్టుపద్ధతి మరియు భయంకరమైనది. ౪౦౦౦మంది జనసంఖ్య గలిగిన తావున ౧౨దుకాణము లంటుపెటబడినవి. బిదరులోని పద్ధతియే అనుకరణీయమని గుండాలనుకొనినారాయేమి! తమ గుండాలనుకొనినారాయేమి? తమకుండగాలకు తమకు శిక్షలు లేవనుకొన్నారా యేమి! ఇదేదేశమంతటనువ్యాపించిన ఇకముందు ప్రాణధనములకుసంరక్షణలేకపోవును. ప్రభుత్వమువారు ఇట్టివాటిని నిరోధించుటకై చాల కఠినచర్యలనవలబించవలెను. ప్రజలిట్టివాటిని నిరోధించుటకు ప్రయత్నించవలెను. బుద్ధిమంతులందరును ఇట్టిదౌర్జన్యాలను తీవ్రముగా ఖండించవలెను. ఇప్పుడైనను ప్రభుత్వమువారు ఒక నిష్పాక్షికకమిషనుద్వారా విచారణగావింపరాదాఅని పైవారు ప్రకటనగావించినారు.

రాజా ధరమ్కరణ్ గారు

హైదరాబాదు(దక్కన్), జూను౧౭

నిర్మాణశాఖామంత్రిగాఏర్పాటైనధర్మకరణ్ గారిగౌరవార్థము కాయస్థ సంఘమువారు మంగళవారముసాయంత్రము విందుగావించిరి. సర్ అక్బర్ హైదరీగారును సర్ టాస్కరుగారును మరియితరగొప్పవారును విందులో పాల్గొనిరి.

ట్రేడుయూనియనుల మహాసభ

నాగపూరు, జూను ౯

మధ్యపరగణాల ట్రేడుయూనియనుల మహాసభ నాల్గవసమావేశము చింద్వారజిల్లాలో జనార్దపు గ్రామమున ఆర్. యస్. రూయికరుగారి అధ్యక్షతనుజరిగినది. గనులలోపనిచేయు చున్న కార్మికులదుస్థితిని వర్ణింపవీలులేనివిధమున నున్నదనియు, ఈవిషయమైప్రభుత్వమువారు విచారణసలిపి వారిదుస్థితిని తొలగింప తగుచర్య తీసుకొనవలయుననియు, యుద్ధముఫలితముగా ప్రపంచమున సామ్రాజ్యతత్వము ప్రారంభమగునియు, ఈసందర్భమున కార్మికులు తమకుఅర్హమగు సంస్థానమును ఆక్రమించుకొన సిద్ధముగ నుండవలయుననియు అధ్యక్షుడు రూయికరు గారుచెప్పిరి.

మా సినిమా పేజి

★ నాగరిక వివాహము ★

సాగర్స్

రాజు...హాల్

సాగర్ ఫిలిం కంపెనీవా [illegible] చిత్రము "నాగరికవివాహము" [illegible] గంగంటలను [illegible] కలకు యొసంగబడినది

చిత్రము [illegible] ఫేడ్ యిన్ నుండి [illegible] డు అఫ్ ట్ వరకు [illegible] "నాగరిక [illegible]" నాగరికతను [illegible] యాలను నిరసించలేను హిందూదేశంలో [illegible] దినుంచీ, పవిత్రంగాను పారమార్థిక సాధనంగా ను పరిగణించబడే వివాహమునేసంస్థగా [illegible] లపు నాగరికతావిజృంభణంలో [illegible] యాతూన్నది

[illegible] త్తపాందిన [illegible] తరువాతనే, వివాహానికి [illegible] స్త్రీ, పురుషుడు [illegible] అభిమతం

ఒక[illegible]మాత్రమే [illegible] తండ్రి అభిమతంతో [illegible] తాను నాగరికతా [illegible] స్వేచ్ఛావివాహంచేసుకొన్న [illegible]

"Greater the man's soul deeper he loves

[illegible] విహాహం నేడక [illegible] స్త్రీ పురుషుడు [illegible] పరస్పరం [illegible] స్నేహపూర్వకమానంగా [illegible]

నాగరిక వివాహములో ఒక భంగిమము

మనుష్యుణ్ణి శాసించేదిహృదయమా? మనస్సా ఆనేది ఆధునికులను బాధించేసమస్య వివాహం తో సంధానించేయబడిన స్త్రీపురుష బాంధవ్యం దినక్రమానుగతంగా ప్రేమగా పరిణమిస్తుందని,— ఆదేశంపూనికి అరూపంగా వారిబాంధవ్యత నిర్వ హించవలసివస్తుందని కొందరి అభిప్రాయం

[illegible] బిన్నత్వము [illegible] ఒక యువకుణ్ణి (ప్ర బోధ్-హుసేన్) [illegible] చేసుకొనడానికి అంగీకరిస్తుంది ఆ మెకో [illegible] దేశప్ర [illegible] స్త్రీని యింకొకరికి అర్పించ డానికి [illegible] సిద్ధమౌతాడు!

సినిమా వార్తలు

నవీనభారత్ వారి కాలచక్రం [illegible] లేదనే [illegible] విముక్తి [illegible] ఎల్లండలో [illegible] పత్రికావిలేఖరు లకు ప్రదర్శనము జరుగుతాయి ఆంధ్రదేశ [illegible]

●

[illegible]

[illegible]

• [illegible]

• [illegible] నిర్ణయించబోతూ [illegible] తెలుస్తూవుంది

సరస్వతీ టోకీస్సువారి భూకైలాసం [illegible] చాలా జోరుగా సాగుతూవుంది

అధికారవ్యామోహం [illegible] హిందూదేశంలో [illegible] అల్లాడే కార్మికులనుద్ధరించడానికి జీవితం అంజలిగా అర్పించే ప్రబోధ్—నాగరికవివాహాన్ని ఎట్లా అంగీకరించాడు, అతను మానవసంఘానికి , ఆ ధు అధికారాంధకారానికి యిచ్చే సందేశం ఏమిటి' [illegible] ఆచారాన్ని బ [illegible] యీవివాహం అనేది అద్భుతకన్ని వేశాలలో, రమణీయం— పరిష్కారం [illegible] వ యీ ఆధునికవివాహ సమస్యను— [illegible] పంమాత్రమేకాదు—మనసుతో ఆలోచించాలి అనుగ్రాహుకనుంచి యీ చిత్రం "రాజ్[illegible]" లో విడుదలయినది

[illegible]

[illegible]

[illegible]

[illegible] శాసనము

[illegible]

[illegible]

[illegible]

[illegible] పంజాబు [illegible] ప్రకటించ [illegible]

[illegible]

వార్తాసమావేశము

[illegible] భారతీయుల స్వాతంత్ర్యాశయమును [illegible] అంగీకరించిన [illegible] జాతీయ ప్రభుత్వము [illegible] జరుగనున్న [illegible] దేశములో కాంగ్రెసు [illegible] రాజగోపాలాచారిగారి [illegible] కొందరు [illegible] కాంగ్రెసు [illegible] ఇండియామంత్రి [illegible] సంభాషణ [illegible] ప్రకటనపై దేశనాయకులు ఎదురుచూచు చున్నారు

(ఆంధ్రపత్రిక)

పండరిపురమున

ఆషాఢ ఉత్సవమునకు

తగ్గింపు చార్జీలు

5 నుండి 15 [illegible] 1940 వరకు ([illegible]) [illegible] ద్వారాను [illegible] యాస్) [illegible] ద్వారాను [illegible] టిక్కెట్లు [illegible], [illegible] కొని యీ [illegible] కిదుగా [illegible] పడిన [illegible]

	రు అ పై		రు అ పై
బాసర్	8-13-0	[illegible]	5 1 0
బస్మత్ నగర్	7- 8-0	[illegible]	8 7 0
భాల్కి	6- 0 0	[illegible]	6 11 0
బోల్డా	8 0 0	[illegible]	[illegible] 1 0
చోండి	7 11 0	[illegible]	8 0 0
ధర్మాబాద్	8 12 0	[illegible]దే	10 0
ధోండి	6- 8 0	[illegible]	[illegible]
గంగాఖేడ్	6 5 0	[illegible]	6 1 0
ఘట్ నందూర్	5 6 0	[illegible]	7 1 0
హెూర్	5 [illegible]	[illegible]	5 13 0
హింగోలి (దక్కన్)	8 6 0	[illegible]	[illegible] 1 0
జాల్నా	8 7 0	[illegible]లు	7 7 0
జాన్వాల్	1 11 9	[illegible]	6- 9 0
కాలమ్నూరి రోడ్	8 1 0	ఉద్గీర్ ([illegible])	5 1 0
కాల్లుపూర్	5 12 0	ఉమ్రి	8 1 0
కమలానగర్	5 10 0	[illegible]గాం	6 1-0
		[illegible]నాందేడు	7- 4-0

పిల్లలకు [illegible] 24 జులై 1940 తే [illegible]

[illegible]

[illegible] నిజాం స్టేటు రైల్వే

హోళీపండుగ పాటలు

[ఈక్రింది పాటలు పంపిన టి రామారావుగారు (డోర్నకల్లు) పల్లెయూర్ల లోని హరిజనస్త్రీలు హోళీపండుగలో ఇంటింటికి తిరిగి క్రిందిపాటను పాడుచు ఇనాములను, బిచ్చములను అడుగుకొనుచుందురు అని వ్రాసినారు]

హోళీ- హోళీర- రంగహోళీ- చమకేళీర హోళీ
గుట్టా గుట్టా తిర్గినాడే- హోళీ చమకేళీర హోళీ॥ హోళీ
చెట్టూ చెట్టూ తిర్గినాడే - హోళీ- చమకేళీరహోళీ
మామిడిపువ్వూ తెచ్చినాడే హోళీ- చమకేళీర హోళీ॥ హోళీ
రోట్లోని దంచినాడే హోళీ- చమకేళీరహోళీ
కుమ్మరింటిక్కి పోయినాడే- హోళీ చమకేళీరహోళీ॥ హోళీ
కుమ్మరికుండా- తెచ్చినాడే హోళీ చమకేళీరహోళీ
మేదరింటిక్కి పోయినాడే హోళీ- చమకేళీరహోళీ॥ హోళీ
మేదరి గొట్టాం తెచ్చినాడే - హోళీ - చమకేళీర హోళీ
వసంతాము - చేసినాడే హోళీ - చమకేళీరహోళీ॥ హోళీ
అక్కలమీద గుప్పినాడే హోళీ - చమకేళీరహోళీ
చెల్లెలమీద గుప్పినాడే హోళీ చమకేళీర హోళీ॥ హోళీ
వదినెలమీద గుప్పినాడే హోళీ - చమకేళీరహోళీ
తల్లీమీదగుప్పినాడే హోళీ - చమకేళీర హోళీ
కడుపోలేదు వావిలేదూ - హోళీ చమకేళీర హోళీ
చెరువులోకి పోయినాడే - హోళీ చమకేళీరహోళీ
స్నానంబినా చేసినాడే - హోళీ చమకేళీర హోళీ
ఇంటికైనా వచ్చినాడే - హోళీ చమకేళీరహోళీ
అక్కా గొట్టా చెల్లెలుగొట్టా - హోళీ చమకేళీరహోళీ॥ హోళీ

బ్రాహ్మణ మహమ్మదీయము

(రచయిత — కొండపల్లి రామదాసరావు నరసాపురము- మధిర తాలూక)

గోల్కొండ వారపు సంచికలో "శవమేమైనది" అను శీర్షికక్రింద నేను వ్రాసిన వ్యాసమునకు ప్రత్యుత్తర మొసంగినవారెవ్వరు లేరు ఇది సంఘ విషయము గావున మా కేమిపట్టినదని ఎవరు ఊరుకొనుట యుచితముకాదు అనిన తీరు సంచికలో "ఈవిషయమింతటితో వాగునటుల దోచుచున్న" దని యొకరు వ్రాసినారు కాని శక్తివంచనలేకుండ ఈవిషయమయి తగు ప్రయత్నము జేయబడు చున్నది

కీర్తిశేషులయిన కొలిపాక శ్రీ రామారావుగారి శవమును మహమ్మదీయమతానుసారముగోరికట్టించినటుల స్పష్టముగ తెలియవచ్చినది తరువాత యథావిధి బ్రాహ్మణధర్మ ప్రకారము అపరకర్మ చేసినట్లుగూడ తెలిసినది కర్మచేసినది శ్రీరామారావుగారిపుత్రుడు శ్రీరామారావుగారిపుత్రులు చిన్నపిల్లలగుటచే ఈ కర్మకాండమంతయు వారి తమ్ములును, ప్రస్తుతము కుటుంబాధిపతియునగు లక్ష్మీనరసింహారావు గారియాధ్వర్యముక్రింద జరిగినది ఇరుకుభయసంఘములకు విరుద్ధవిషయమగుటచే వీరిది కేవలము హిందూమతముకాని మహమ్మదీయమతముకాని నొక్కివక్కాణించి చెప్పుటకు వీలులేదు బ్రాహ్మణజాతియందుద్భవించి మహమ్మదీయమత మవలంబించుచు కొన్ని బ్రాహ్మణకర్మలు కొన్ని మహమ్మదీయకృత్యము లొనర్చుటచే వీరిమతము బ్రాహ్మణమహమ్మదీయమని చెప్పవలెను ఇంతకుతప్ప వీరిమతమునకు వేరే నామకరణమొనర్చుట తెలియుటలేదు

ఈనూతనమత మవలంబించినవారిలో హిందువులకు గాని మహమ్మదీయులకు గాని పొత్తుకుదరదు, ఇట్టివారికికర్మచేయించుటకు నిర్ణయింపబడిన సూరావఝ్ఝల భద్రయ్య గారితో ప్రాచీన బ్రాహ్మణులకెంతకం తెకుదురదు సూరావఝ్ఝల భద్రయ్యగారు ఇట్టినూతనమతస్థుల నుద్ధరించుటకైబద్ధకంకణులయినవారై కొంచెం కృతజ్ఞులగుదురు.

గట గవతీరు తారీఖు గోల్కొండపత్రికలో "శవమేమైనది" అను శీర్షికక్రింద నేను వ్రాసిన విషయములకు తిరిగి యదేశీర్షికతో నొకరు ౧౧వ తేదిపత్రికలో ప్రత్యుత్తరమిచ్చియున్నారు అవ్వాసములో భద్రయ్యగారియుద్దేశము స్పష్టముగ నద్దమువలె కనుపించుచున్నది

సనాతనబ్రాహ్మణులమని చెప్పుకొను వారలలో నూటికిఇరువురికి సంఘ గౌరవముగాని, మతగౌరవముగాని లౌకికదృష్టిగాని యొంతమాత్రము లేదు-కొందరికి తమకృత్యములయొక్కయు,చివరకుమాటలయొక్కయువిలువయే తెలియదు-స్వార్థపరత్వమే ప్రధానము- నిజము చెప్పవలసివచ్చినప్పుడు వీరలెవ కుక్షింభరత్వమునకై పామరులను వంచించువారలలో నగ్రేసరులని చెప్పవచ్చును- ఇట్టివారలచే సంఘము నిర్వీర్యమగుట యటుండ నపకీర్తి పాలుగూడ కాగలదు- ప్రతిసంఘమునందును కుళ్లు పెరుగుచున్నదనియు కుళ్లు తీసివేయనిచో ప్రపంచము మాయావృతమయి నాశనము కాగలదనియు మహాత్ములు చెప్పుచున్నారు ఇదినిజమేయని ప్రతివానికి ప్రతీయమానము కాగలదు-

శ్రీరామరావుగారికి భార్యకు పరలోకక్రియ లొనర్పించి భద్రయ్యగారు తమితధనసంచియనమొనర్చుటచే, నిప్పుడు వారికే కర్మచేయింపనిచో కృతఘ్నులగుదుమనితలంచి చేయించినటుల చెప్పబడుచున్నదికదా! అటులగుచో నిప్పుడుగూడ సమితధనము సేకరించినందున ఇక యందుగూడ వీరికబంధను వదలుటకువీలులేదు- ఇట్టి ప్రవృత్తిగలవీరు తప్పనిసరిలో చేరే యుండవలసియున్నారు గదుమన్నారు-

ఇక శ్రీరామరావుగారిని యటు గోరికట్టించి యిటుకర్మచేయించిన లక్ష్మీనరసింహారావుగారి విషయమయి విచారించవలసియున్నది- వీరు హిందువులా! మహమ్మదీయులా! తెలివంతవరకు వీరినియేసంఘముగూడ గౌరవించరాదు-తామే మతస్థులమయినది లక్ష్మీనరసింహారావుగారే స్పష్టముగ సమాధానమియవలసిన బాధ్యులగుచున్నారు- సమాధానమియరేని లోకమును వంచించినవారగుదురు-తమమతపవిత్రతను కాపాడుకొనుట ప్రతిసంఘమునకు విధియైయున్నది కావున శ్రీరామరావుగారి శవమునకుగోరికట్టించి లక్ష్మీనరసింహారావుగారివిషయమయి కర్మ చేయించిన సూరావఝ్ఝల భద్రయ్యగారివిషయమయి శ్రీశ్రీజగద్గురు పుష్పగిరి శృంగగిరి విరూపాక్ష కామకోటి శంకరాచార్య పీఠాధిపతులకున్ను శ్రీశ్రీ జగద్గురు విశిష్టాద్వైత సాంప్రదాయక రామానుజ పీఠాధిపతులకున్ను వేరేవిజ్ఞప్తి వ్రాసి పంపుకొననైనది- అచటినుండి ప్రత్యుత్తరములురాగనే త్వరలో ప్రకటింపబడును

ఇదేవిషయ మించుకొను బ్రాహ్మికతో కృష్ణవాణి, త్రిలింగ ఆంధ్రపత్రికలలో ప్రకటించుటకు వ్రాసిపంపనైనది-

నోటు-ఈవిషయమయి పత్రికలలో వ్రాయదలచినవారు తమతమ పేరుతో ప్రకటించగలందులకు ప్రార్థించుచున్నారు-

ఇట్లు
కొండపల్లి రామదాసరావు
నరసారము-
పోష్టు, అన్నమురెడ్డిపల్లి
Via ఖమ్మము మెట్టు హైదాము.

ఆర్యుల ఔన్నత్యము

(రఘునాథ్ భయంకరాచార్యగారు)

క్రీ॥ శ॥ ౧౯౩౫ సం॥ రమునందు అమెరికా దేశమందు శిథిలమయినపట్టణమొకటి పరిశోధించిరి పరిశోధనచేయుసమయమున సువర్ణముతో తయారుకాబడిన ఇటికెలున్ను, ఏనుగుదంతముతో తయారుకాబడిన పెద్దహోమకుండమున్ను చిక్కినదట ౧౧అడుగులపొడవు మరియు ౧౧ ౧/౮ అడుగుల పరిధికలది దానిఆకుగున సువర్ణముతో తయారుకాబడిన నాణెమొకటి కనబడెను, దానిపైకొన్ని అక్షరములున్ను, చంద్రబింబముఆకారమున్ను చిత్రింపబడెను నాటి పరిశీలన "అలెగ్జాండరు సమక్షమున పరిశీలనచేయబడినది అతడు తనతాబేదారగు తామ్సగిబ్బన్ "తో ప్రశ్నించగా అలిఖించబడిన అక్షరములు అమెరికాభాషకాదనియు ఐరోపీయభాషకాదనియు భరతఖండభాషయనియు తెల్పెను కొలంబియా విశ్వవిద్యాలయములోని యతీంద్రనాథునిపిలిచిఅడుగగా సంస్కృతభాషయని తెలియపర్చెను అతడుదానిపై ఉత్తానపాదునిరాణియున్నటున్నూ అతడు భారతచక్రవర్తియై యుండెననియు ధ్రువునితండ్రియనియు సురిచి సునీతి అనిఇరువురు భార్యలు కలిగియుండిరనియు తెల్పెను మరియు చంద్రబింబము వ్రాయుటకు కారణమేమనగా పూర్వము చంద్రవంశపురాజులు పరిపాలించిరనియు దంతముతో తయారుకాబడిన పాత్రరాజసూయయజ్ఞమందు ౨౫ లక్షల అహుతులిచ్చుటకు హోమకుండము తయారుచేయబడెననియు తెల్పెను వీటిచరిత్ర తెలుసుకొని వారు ప్రపంచమందు మున్నెన్నడును చూడలేదనియు ఆశ్చర్యకరమనియు తెల్పెను క్రీ॥ ౧౧ అక్టోబరు ౧౪౯౨ సం లో కొలంబసు ప్రథమమున అమెరికాపర్యటన చేసినప్పటికి ముందే ఆర్యరాజులపరిపాలనయుండియున్నట్లుగోచరముచున్నది

నేడు హాలెండుస్వాధీనమందున్న జావాఅను ద్వీపమొకటున్నది ఇతిహాసమందు పూర్వముగుజరాతుదేశాధీశుడగు శివరత్నుడు తనకుమారుడగు శివకుమారునితో జావా ద్వీపమునకు ౫౦౦౦వేలమంది సైన్యమునిచ్చి పంపినట్లున్ను అతడచ్చటనే రాజ్యము స్థిరపరచుకొనినట్లున్ను వ్రాసినారు అచ్చట ఒకగొప్ప రామాలయమున్నది, మైలున్నరవిస్తీర్ణములో వాల్మీకి రామాయణముపూర్తిగా రాళ్ళపైచెక్కబడి యున్నది ఆమందిరముయొక్క శిల్పనైపుణ్యమును, రామణీయకమునుచూచుటకై యూరోపునుండి వేలకొలది ధనమువ్యయపరచి చూచుటకై వచ్చుచుందురు ౫౦౦౦మంది శిల్పులున్నూ, ౧౫౦౦౦ మంది కూలీలున్ను ఆమందిరమును తయారుచేయుటకు నాలుగు సంవత్సరములకాలము పట్టెను ... వాలిఅనబడు ద్వీపమున్నది అందుజనులు ఆర్యులనిపిలువబడుచున్నారు గాని వారికిసహిందూశబ్దమే లేకున్నది

ఒకప్పుడు ఆర్యావర్తమునుండి కొందరు బ్రాహ్మణులు విదేశములకుపోయి జర్మనీనివసించిరి భారతదేశమునుండి వెళ్ళిన బ్రాహ్మణులను శర్మన్ లేక శిరోమణిఅనిపిలుచుచుండిరి ఆదేశమున శర్మ లేక శిరోమణిఅనిపిలుగబడు సంస్కృత సాహిత్యమందు దీనిశర్మన్ అనుండి జర్మన్ మరియు శిరోమణినుండి జర్మనీ అయినట్లు తెలియుచున్నది జర్మనీదేశస్థులు వారిలోవారే ఆర్యులనితలచెదరు ... ఆర్యులరాజ్యముండెను ... దు ఆర్యులు ... తెలియుచున్నది ... కలవారని నిదర్శనముగుచున్నది

—

హిందూ ప్రజా...

హైదరాబాదు (...)

దీనికార్యదర్శిగారగు ... యిలోజరిగిన హిందూమహాసభ ... కు పోయివచ్చినారు ... నముచేసిమ...లికాపలు ... లోను ఏర్పాటుచేసివచ్చినారు

—

రాజకోటప్రభువు మరణము

రాజకోట, జూను ౧౫

రాజకోట ప్రభువగు ధాకూరుసాహెబు ధర్మరాజసింగగారు నిర అడవులలో హృద్రోగము వలన మరణించిరి– వేటకై అడవికి వారు పోయియుండిరి–ధాకూరుసాహెబుగారు ౧౯౧౦ సం॥ మార్చి ౬ తారీఖున జన్మించిరి– ౧౯౩౦ సం॥రము ఫిబ్రవరి ౨౮వతారీఖున రాజ్యమునకు వచ్చిరి– ఇటీవల వీరు రాజకోటను సంస్కరించి

పాకిస్థాను స్కీముకు ప్రతిఘటన

సిక్కుల మహాసభ నిర్ణయము

లాహోరు, ౧౫ జూన్

సిక్కునాయకుడు బాబా ... సింగు గారి అధ్యక్షతన ... సిక్కుమహాసభ ...

చ్చిరి తన స్వంతకుములచు ... వేలవరకు తగ్గించుకొనవలెనని ... ప్రధానమ్న సింగు జీమ ... జాడ్యధిపత్యము ...

—

... పాకిస్థాను ... ఫలితము ... ముస్లిములకు ... రీస్కీము ... పంజాబు సిక్కు రాజ్యముగ ఏర్పడవలయునని కోరవలెనియు ఈ మహాసభలో ... గవింపబడెను

ప్రభుత్వోద్యోగములలో సిక్కులకు తగిన ప్రాధాన్యము లేనందుకు ప్రభుత్వవిధానమును ఖండించుచు మరియొక ... గావింపబడెను

—

న్యూథియేటర్సు నవ్యచిత్రము

రమ్యమైన

2 వారము


జిందగి



... సైగల్ ◉ జమున

సిసాత్ సినిమ

(...)



నవటోన్ ... 50 సంవత్సరముల నుండి ప్రసిద్ధిచెందినది ప్రపంచమంతట ... ఆసమానమగు ... ప్రసిద్ధిచెందిన లండన్ ... బర్గోయిన్ ... పరిశీలింపబడినది

ఈ దివ్యౌషధము ... శక్తి, సామర్థ్యములను ... లను పెంపొందింపగలదు

ఇది మూత్రపిండ ... ధాతుపుష్టి తగ్గినప్పుడు, నరముల బలహీనత ... జ్ఞాపకశక్తి తగ్గినప్పుడు, తలనొప్పి వచ్చినప్పుడు ... సామర్థ్యము క్షీణించుట, అకాల ... మొదలగు వాటికి ఈ ఔషధము అద్భుతము ... నవటోన్ బిళ్లలు ... ఆరోగ్యము ...

... నవటోన్ ... శక్తిసామర్థ్యములను ... నూతన శక్తిని కలిగించుచున్నది

నవటోన్

ఈ ఔషధము ... ప్రత్యేకముగా తయారుచేయబడు ... మంచి గుణములను కలిగియున్న ... సంవత్సరము ...

30 బిళ్లలు కలిగిన బుడ్డి (పది దినములు సేవించుటకు) రు 5/-

... ప్రత్యేకము

అన్ని పెద్దషాపులలోను, కెమిస్టులందరియొద్దను దొరకును, లేక


కెంప్ అండ్ కో., లిమిటెడ్.

(స్థాపితము 1868)

25 ఎ, మౌంట్ రోడ్ ..., మద్రాసు.

... — బొంబాయి — కలకత్తా — ఢిల్లీ

... "పోస్టుఆఫీసు బాక్సు నెం 1503 బొంబాయి" ... వ్రాయుండి



చేతిలో ...

◉

...


☆

...

◉

గుంటుపు కొట్టుము

బ్రాంచ్‌లు ... లేదా ఎక్కడ ...



జలాల్ అండ్ సన్సు

... & ...

...

Khan & Sons

సంవత్సరమునకు చందా ౬ రూపాయిలు ఆరుమాసాలకు ౩ రూపాయిలు బ్రిటిషిండియాలో సం॥చందా ౭-౮-౦ కల్దారు, పాతపత్రికలకు వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

Volume 15 **Hyderabad-Dn.** **Monday 17 June 1940** **Number 13**

ఖాక్సారులకు జర్మనులకు సంబంధము

పంజాబు ప్రధాని ప్రకటన

మసీదులలోదూరి ఖాక్సారుల అరెస్టుచేయుట

లాహోరు, జూను ౧౧

పంజాబుప్రధాని సర్ సికందర్ హయాత్ ఖాన్ గారు ఖాక్సారుద్యమమునకు శత్రుదేశములకును సంబంధమున్నదని ప్రభుత్వమునకు స్పష్టముగా తెలియవచ్చెనని ఇట్లుప్రకటన గావించినారు:—

"ఒక్క ఇండియాయొక్క భవిష్యత్తే గాక, నాగరికప్రపంచముయొక్క భవిష్యత్తు అనిశ్చితావస్థలోనున్నప్పుడు, స్వాతంత్ర్యప్రియత్వము గలయున్నిందేశము ఇతరదేశములు ప్రపంచమును జర్మను ఉపద్రవమునుండి ఉద్ధరించుటకు కంకణము కట్టుకొనియున్నప్పుడు ఖాక్సారుల విపరీతప్రవర్తన చాలాఅనర్థదాయకము. లాహోరు మసీదులలోను, ఇతరపట్టణములలోను ఉన్న ఖాక్సారులందరికి ఈసంగతి తెలియకపోవచ్చును. వారికి తెలిసినను తెలియకపోయినను వారిచర్యల మూలముగా ముస్లింమతవిరోధియు, నాగరికతావిధ్వంసకుడునగు శత్రువుకు నికరమగు సహాయము చేకూరుచున్నది.

ఈ దేశములో కొన్నిసంస్థలు విదేశముల ప్రోత్సాహముమూలముగా వృద్ధిపొందుచు, వాటి ఆజ్ఞప్రకారము నడుచుకొనుచున్నవి. తమకేవిధముగా ఎక్కడినుండి ఈసమాచారము తెలియవచ్చెనో ప్రభుత్వమువారు బయలుపరచుట శ్రేయస్కరము కాదుగనుక ప్రజలకు రుజువులు, వివరములు తెలుపుటకు వీలులేదు.

ఖాక్సారులకు శత్రువుతో సంబంధం

ఖాక్సారుద్యమమునకును, శత్రుదేశములకును స్పష్టమగు సంబంధము కలదని ప్రభుత్వమువారికి సందేహమునకు తావులేనిరీతిగా తెలిసినది. ఖాక్సారులలో పెద్దవారికే గాని క్రిందివారికిని, కొంతమంది నాయకులకుకూడ ఈసంబంధమును గురించి తెలియకపోవచ్చును. కానివారిచర్యలయొక్క దుష్ఫలితములంతమాత్రమున ఎట్లువిదారితమగును?

తమకుశత్రువుతో ఏవిధమగు సంబంధము లేదని ఖాక్సారులు చెప్పిరిగాని, చెప్పినదానికి నమ్మకముగా, వారుశాసనవిరుద్ధమగు కార్యములనుండి విరమించి మసీదులువదలి ఇళ్లకుపోయి, యుద్ధప్రయత్నములకు తోడ్పడుదురనే వారిమాటలునమ్ముటకువీలగును. ఖాక్సారులనిర్వాహకులైన అనర్థదాయకమైన చర్యలను ఎవగించుకొనువారు ముసల్మానులలో చాలామందియున్నారు.

ఖాక్సారులు శాసనవిరుద్ధమగు చర్యలుమానుకొనపోవుటవల్ల చట్టముప్రకారము తగినచర్య తీసికొనవలసినదని ప్రభుత్వమువారు తమఉద్యోగులకాజ్ఞాపించవలసివచ్చినది.

ఖాక్సారుద్యమమును తమరాజకీయోద్దేశ్యములను సఫలపరచుకొనుటకుగాను ఉపయోగించు సంకుచితదృష్టిగల పెద్దమనుష్యులు వివేకముతో ప్రవర్తించవలెనని కోరుచున్నాను. శాసనబద్ధులు, బుద్ధిమంతులును అగు ప్రజలు తమనుగురించిగాని తమఆస్తినిగురించిగాని ఎటువంటి భయముపెట్టుకొనవలసినదిలేదు. ప్రభుత్వమువారికి ధనసంపదయున్నది ఈరాష్ట్రములో ఎటువంటి కలవరము సంభవించకుండ, యుద్ధప్రయత్నములు నిర్విఘ్నముగ సాగునట్లుతగినకట్టుదిట్టములు చేయగలరు."

అదనపు పోలీసుదళము

ఖాక్సారుల అల్లరులను అణచుటకుగాను లాహోరు నగరములో ఏడాదిపాటు ఒకఅదనపు పోలీసుదళమును ఉంచదలచిరి. ఈదళమునకగు ఖర్చుఖాక్సారుద్యమము పట్లసానుభూతికనబరిచినవారినుండి వసూలు చేయుదురు. ఈదళములో ౫౦౦ కానిస్టేబులులు, తగినంతమంది పోలీసుఅధికారులు ఉందురు.

౩౦౦ ఖాక్సారుల అరెస్టు

నగరములోని తొమ్మిదిమసీదులలో పోలీసువారు ఒక్కసారిగా ప్రవేశించి ౩౦౦ మంది ఖాక్సారులను అరెస్టుచేసిరి. ఖాక్సారులింతవరకు ఈమసీదులలో తలదాచుకొనుచుండిరి.

సైనికులను పిలిపించుట

అల్లర్లుజరుగకుండ నివారించుటకుగాను నగరములోని ముఖ్యస్థలములలో సైనికులు కాపలాకాయుచున్నారు.

యూరపులో యుద్ధము తీవ్రమగుటవల్ల పంజాబు ప్రభుత్వంవారు, మతస్థలములైన మసీదులు తమనివాసస్థానములుగాను ఉపయోగించుచున్న ఖాక్సారులను అరెస్టుచేయుటకు నిశ్చయించిరి. రావల్పిండిలో ఒకమసీదులో కన్నీటివాయువు ఉపయోగించి పోలీసువారు ౫౦ ఖాక్సారులను అరెస్టుచేసిరి, ౧౫మంది పారిపోయిరి. ౫ గురుపోలీసులలో పెనగులాడిరిగాని రక్తపాతముకాలేదు.

పోలీసులకు ఖాక్సారులకు సంఘర్షణ

నగరములో తొమ్మిది మసీదులమీదికి పోలీసువారు ప్రాగ్వనిర్ణయప్రకారము, సూర్యోదయము కాకముందే దాడివెడలిరి. కొన్నిమసీదులలో ఖాక్సారులు ఎదురుతిరుగబడుటవలన ౪ మంది పోలీసధికారులకును, ఇద్దరు కానిస్టేబులులకును గాయములయ్యెను అరెస్టులు చేయగల్గుటకుగాను పోలీసువారు కన్నీటివాయువును ప్రయోగింపవలసివచ్చెను. ఒక పోలీసధికారి స్వరక్షణార్థము రివాల్వరు ప్రేల్చెను. అపాయకరమైన పరిస్థితిలలోనున్న ఒక ఖాక్సారునుఆస్పత్రిచేర్చిరి అతడుమరణించెను. మరణకారణముసరిగా తెలియుటలేదు.

సుమారు నెయ్యిమంది ఈదాడిలో పాల్గొనిరి కానిమసీదులలో ముసల్మానుయూరోపియను పోలీసధికారులు మాత్రమే ప్రవేశించిరి. మసీదు లపవిత్రతకు భంగముకలుగకుండుటకై వీరందరును కాలిజోళ్లు బయటవిడిచి లోనికిపోయిరి.

ముస్లింపేటలలో దుకాణములు మూసివేయబడెను అరెస్టుచేసిన ఖాక్సారులను లాహోరు సెంట్రలు జెయిలులోనుంచిరి.

మసీదులలో ఖాక్సారులు తిరిగిప్రవేశింపకుండ, పోలీసులు కాపలాయున్నను ౧౫ గురు గోల్డెన్మాస్కు (మసీదు) ప్రవేశించినట్లు తెలియుచున్నది.

అరెస్టుల అనంతరము గలభాజరుగలేదు.

లాహోరు, జూను౧౪

ఖాక్సారుఉద్యమమునకు సహాయము చేసినందునుగాను దేశరక్షణ చట్టప్రకారము లాహోరులో నేటిసాయంత్రము ౫గురిని అరెస్టుచేసిరి

నగరము మామూలుస్థితికి వచ్చినది, ముస్లిములు నిన్నమూసిన అంగళ్ళను తెరిచిరి పోలీసువారుమాత్రమేమాత్రము ఏమరుపాటులేక ప్రవర్తించుచున్నారు. జిల్లామేజిస్ట్రేటు, పోలీసధికారుల సమావేశము ఖాక్సారుఉద్యమమును అణచుటకు తీసుకొనవలసిన చర్యలనుగురించి చర్చ జరిగెను. గోల్డెనుమాస్కులో ఖాక్సారుల సంఖ్య ౩౦ కి హెచ్చినది.

రావల్పిండిలో అరెస్టయిన ౫౦మంది ఖాక్సారులలో ౪౦మంది సరిహద్దురాష్ట్రమునుండి వచ్చినవారు ఈ౪౦మందిని రిమాండులో నుంచుటకు పెసిడి మేజిస్ట్రేటుత్తర్వుచేసెను.

డొమినియను హక్కులు ఒకరిచ్చునవిగావు

ఇండియా మంత్రి ప్రకటన

క్రొత్తఢిల్లీ, జూను ౧౩

హిందూస్థాను టైమ్సు పత్రిక లండనువిలేఖరి ఇండియామంత్రి అమెరీగారిని సందర్శింప వారీ క్రింది ప్రకటన గావించిరి:—

భారతీయనాయకులకును బ్రిటనుకు ఏకాభిప్రాయము కుదరగలందులకై నేను రాజప్రతినిధితో కలసిశక్తివంచనలేక ప్రయత్నించెదనని మీరు భారతీయులకు నచ్చచెప్పవచ్చును. అవకాశమునుబట్టి గొప్పనిర్ణయములను గావించుకొనగల శక్తిమీదనే భారతీయులకు స్వాతంత్ర్యార్హత ఏర్పడును. ఈమహాసంగ్రామమున శత్రువులను ప్రతిఘటించు విషయమున ఇతరరాజ్యములతో సమానముగ కలసిపనిచేయు విషయమై నిర్ణయముగావించుకొను బాధ్యత భారతీయ నాయకులపైనున్నది. డొమినియను హక్కులుగాని స్వాతంత్ర్యముగాని ఒకదేశమువారు మరియొకదేశమువారికి ఇవ్వతగిన పదార్థము కాదని నేను చెప్పుచుంటిని. ఒకవిధముగ ఏర్పడిన పరస్పర సంబంధముల అంగీకారమే డొమినియను హక్కులనబడును. గొప్పనిర్ణయములను గావించుటకెప్పుడు శక్తియుండునో అప్పుడే స్వాతంత్ర్యములు పొందుటకు అర్హతగలుగును, ఇట్టిశక్తితమకున్నదని భారతీయ నాయకులు నిరూపింపవలసిన సమయమువచ్చినది. మనస్సులో భేదములేకున్న, సంస్కరణములకు సంబంధించిన వివరములపై ఏకాభిప్రాయము కుదురుట మిక్కిలి సులభము.

గురుమిట్కాల ఘోరములు

గుల్బర్గాజిల్లాలోని గురుమిట్కాలలో ఇటీవల ౧౪ దుకాణాలు కాల్చబడినవిషయములో కర్ణాటక మహాసభవారు విచారణార్థము అచ్చటికివెళ్లి విచారణలు పూర్తిచేసుకొనివచ్చినారు, తమనివేదిక సిద్ధముచేసినారు.

బహద్దరుయార్జంగుగారి బొంబాయిప్రయాణము

హైద్రాబాద్(దక్కన్) అమర్దాద్

ఖాయిద్‌మిల్లత్ నవాబు బహద్దరుయార్జంగ్ బహద్దర్ గారు నేడు బొంబాయికిప్రయాణమైపోయిరి. వారట రెండురోజులుగడిపి, పిమ్మట హైదరాబాదుకు రానున్నారు.

ఔరంగాబాదులో గృహపరిశ్రమాభివృద్ధి

ఔరంగాబాదులో గృహపరిశ్రమలను పునరుద్ధరించి సంరక్షించుటకై మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు సాలీనా ౨౦౦౦౦ల ఖర్చుపట్టు ఒక విధానమును ఆమోదించినారు:

దీనికి మొదటఖర్చు రూ ౩౮,౫౦౦ లు అగును. అందునుండి, పనివాళ్లకు కావలసిన పెట్టుబడిగా రూ ౨౦౦౦౦లు, ముడిపదార్థములకును పనిముట్లకును రూ ౧౦౦౦౦లున్ను, మొదట నష్టమువచ్చునో దానినాదుకొనుటకై రు.౨౦౦౦ లున్ను భవనము మున్నగువాటి ఏర్పాటుకై రూ ౬,౫౦౦లున్ను నిర్ణీతములైనవి. తర్వాతసంవత్సరము ౧౫ సంవత్సరాలవరకు మూడేండ్లకు సాలీనా ౨౫౦౦ లు ఖర్చుచేయబడును. ఇది జీతాలకున్ను, స్టేషనరీ, ప్రకటనఖర్చులు, ప్రదర్శనఖర్చులకు అవసరమగును.

జమాబందీమురాఫాలు

రైతులకు సౌకర్యము

(మం. రామచంద్రరావుగారు).

హైదరాబాదు(దక్కన్) అమర్దాదు౧౦ ౧౩౪౯ ఫసలి ౧ వ అమర్దాదు తేదీన సమావేశమైన వర్కింగుకమిటీలో తెలంగాణా రైతుల జమాబందీమురాఫాలతాల్లూకు కలుగుఇబ్బందులను గ్రహించి ఒకతీర్మానముచేయబడినది. తీర్మానము ఈక్రిందివిధముగ నున్నది:

"వైశాఖ బ॥ ౧౩ సరియగు ౧౯౪౦ వ తేదీనాటి గోలకొండపత్రిక ౯ వ సంచికలో కార్యదర్శిగారు చేసినప్రకటన చదువనైనది. ఆప్రకటనలోని తత్వము ఈ సంఘమువారు అంగీకరించుచు, జిల్లాసంఘములు జమాబందీకి సంబంధించినసర్వసాధారణసమస్యలలో(అంమసాయల్) మురాఫాలుచేయుటకు అవసరముకలిగి రైతులు జిల్లాసంఘముల సహాయమునుకోరినపక్షమున తప్పనిసరిగా ఉచితముగా న్యాయసహాయము చేయించవలెనని ఈకమిటీవారు తీర్మానించుచున్నారు,

కార్యదర్శిగారుచేసిన పత్రికా ప్రకటనలోని తత్వమును వర్కింగుకమిటీ సమర్థించి, ఈ తీర్మానముచేసినది. కార్యదర్శిగారు తమప్రకటనలో వ్యక్తపరచినటుల మనరైతులకు రెండువిధముల కష్టములు ఎదుర్కొనుచున్నవి. మొదటితరగతిలో చేరిన కష్టములు ప్రభుత్వపు పాలసీ, సిద్ధాంతములు ఉన్నచట్టములవల్లకలుగునవి. వీటిని నివారణోపాయమునకు తీర్మానములు, మొరలు, విజ్ఞప్తులుమూలముగ ప్రజాభిప్రాయమును వ్యక్తపరచి ఆందోళనచేయుట. రెండవతరగతిలో చేరినఇబ్బందులు, కష్టముఉన్నచట్టములు, ఉత్తరవులఅమలుయందు స్థానిక అధికారులపొరపాటువల్లనో, లేక ఏకారణమువల్లనైననుసరియగు అన్యాయము చేయకతప్పదు. అన్యాయము, పెడర్థముకల్పించి తీర్పులుచేయుసందర్భమున కలుగునవి. వీటి నివారణోపాయము క్రమపద్ధతులపైన హైకోర్టు మాలలో మురాఫాలుచేయుపద్ధతియే, మొదటితరగతులలో చేరినఇబ్బందులకై ఆంధ్రమహాసభ వరుసగాచేయుచున్న సవ్యమైన ఆందోళన లోకవిదితమైనసంగతి. రెండవతరగతిలో చేరిన ఇబ్బందులసందర్భమున ఆంధ్రమహాసభవారు ఇంతవరకు ఏవిధానము ఏర్పరచియుండలేదు. నష్టపడినవారు ఎవ్వరికివారు మురాఫాలుచేసికొనియో, లేక నిరాధారులై కష్టనష్టములు అనుభవించుచో జీవయాత్రగడుపువారు. ప్రస్తుతముకొన్ని పరిస్థితులలోనైనను ఈలాంటి ఇబ్బందుల సందర్భమునకూడ ఆంధ్రమహాసభరైతులకు సహాయపడుటకు పైతీర్మానమువల్ల ఏర్పాటుచేయబడినది. ఈ తీర్మానమువల్ల జిల్లాసంఘములు దీనికి బద్ధులై పనిచేయవలసినవిధి ఏర్పడినది, జిల్లాలలోని కొందరువ్యక్తులు కార్యకర్తలు, ఈతీర్మాన ఆచరణలో కష్టసాధ్యమని సూచించినారు. లేఖలు తెలిపిన సంశయములకు సమాధానమిచ్చుటకే ఈ వ్యాసము ఉద్దేశించబడినది,

(౧) జమాబందీ మురాఫాలు ఏవియైననుసరే జిల్లాసంఘములు రైతులకు ఉచితముగా న్యాయసహాయము చేయునా! ఇదిఉచితమేనా? సాధ్యమేనా అనికొందరు తెలిపినారు. వర్కింగు కమిటీ తీర్మానము స్పష్టముగా, నిర్దుష్టమైన భాషలో ఉన్నది. జమాబందీ మురాఫాసమస్యలు "సర్వసాధారణమైనవి" (అంమసాయల్) అను పదములుండనే ఉన్నవి. ఉదాహరణార్థము కొన్ని విషయములు చూపబడుచున్నవి. (౧౦) అణాలు (౨)అణాల మాఫీ, నిసుఫుమాఫీలు, బిలామఖ్తా పుష్తదార్ శిఖ్మీదార్,యీలాంటివెందుగలు మున్నగు సమస్యలు సర్వసాధారణమైనవి (సూతాలూకా, జిల్లారైతుల కందరికి సంబంధించును. కాని దీనినుండి ఈఅంశములవరకే సర్వసాధారణ సమస్యలని తలచవీలులేదు. ఈ విషయమున జిల్లాసంఘములు తమ ఉచితజ్ఞతను ఉపయోగపడమటయే ప్రధానము, కాని ఈ ఉచిత జ్ఞత ఎప్పటికినీ రైతులకు అనుకూలముగను బాధకరముగను, ఉండవలెను.

(౨) మురాఫాలకు అయ్యే ఖర్చుల విషయమున కొందరు కొన్నిప్రశ్నలు చేసినారు. సగటు ౫-౬ రూపాయల ఖర్చులు జిల్లాసంఘములకు చందాగా చెందునా? పైకముఖర్చులతో రైతులు స్వతహా మురాఫాలు దాఖలు చేసుకొని బహదు కొరకు మాత్రమే జిల్లాసంఘములతో సహాయము కోరిన సహాయపడునా? లేదా?

పైపలుపట్టి నకలుకు, వికాలతునామా, మురాఫా అర్జీ టికెట్టులకు పక్షేపికమునకు అందాజా ౫-౬ రూపాయలవరకు అగునని తోచినది. రైతులు స్వతహా నకలు తీసికొనిటికట్టులు వగైరాసమకూర్చి పనిచేయమనికోరనీ, లేక తామే స్వతహా మురాఫాలు దాఖలుచేసికొని బహసుకొరకుకోరనీ, జిల్లాసంఘములు సహాయపడును. ద మ్మిడితో జిల్లాసంఘములకు ప్రశక్తియేలేదు. మన రైతులు విద్యావిహీనులై, వ్యవహారజ్ఞానములేక, సాధారణముగ పైరవీకార్లు, ఇతరమధ్యస్థుల హస్తగతమై ఆ చిక్కులలోపడి వృథావ్యయప్రయాసములు అనుభవించుట వ్యవహార అనుభవమున్న వారికందరికి తెలిసినవిషయమే! సరియైన పద్ధతులపైన వ్యవహారము నడిపించుటకు రైతులకు సదభిప్రాయమిచ్చి, విద్యావంతులైనవారు శ్రమయనక తోడ్పడిన సాటుపడిన నష్టకష్టాలు సంభవింపజాలవు. ఈఉద్దేశముతోనే అధమము జమాబంది మురాఫాలవరకైనను ప్రస్తుతము ఏర్పాటుచేయవలెనని తలచబడెను. ఇంతేకాని జిల్లాసంఘములకు చందాలుప్రోగుచేయు ఉద్దేశముతో ఏమాత్రము లేదు,

(౩) జిల్లాసంఘములపక్షమున ఉచితన్యాయ సహాయముచేయించిన, ఇతర ఏఅభియోగములేని ఈరోజులలో న్యాయవాదులకు ఆర్థికనష్టము కలుగునని కొందరు తెలిపినారు.

వకీళ్లు ఉచితముగా పనిచేయవలెనని తీర్మానించలేదుగదా! జిల్లాసంఘముల కోరికపైన ఆయాస్థానికవకీళ్లు ఈపనిలో ఉచితముగ పనిచేయుటకు ఆమోదించనిపక్షమున, జిల్లాసంఘములు ఉచితమైనపద్ధతిన వకీళ్ల ఏర్పాటుచేయించి పనిచేయింతురు. కాని యీపరిస్థితి కలుగదు మనజిల్లాసంఘములలో సాధారణముగ న్యాయవాదులు ఎందరో పక్షులుగాఉండి చిరకాలము నుండి దేశసేవజేయుచున్నారు. మనఉద్యమమును బలీయముగ చేయుటకు ఇంతవరకు పాటుపడ్డవారు ఎక్కువ న్యాయవాదులే. జిల్లాసంఘములు, ఆయాజిల్లాలలో ౯-౮ గురి న్యాయవాదుల ఉపసంఘమేర్పరచి వారికిఈపని స్వాధీనపరచవచ్చును. జిల్లాసంఘములలోగాని, లేక ఆంధ్రోద్యమములోగాని సంబంధమున్న న్యాయవాదులు ఈతీర్మానమును త్రికరణశుద్ధితో, విశాలహృదయముతో ఆచరణలోనికితెచ్చి, రైతులకు సర్వవిధముల సహాయపడి జిల్లాసంఘములకును, ఆంధ్రోద్యమమునకును కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపజేయుదురని కోరుచున్నాను.

బిదరు పరిస్థితులు

బిదరు పరిస్థితులు ఇప్పుడు శాంతిపడినవట. అధికపోలీసుదళమును ఎత్తివేసినారు. కొత్తగంజి కట్టుటకు ఏర్పాట్లుచేసినారు దానికై ఒకసమితి ఏర్పాటైనది. దానికధ్యక్షులు తాలూక్దారుగారు. ప్రభుత్వమువారు గంజినిర్మాణానికి౫౦వేలు దానంచేసినారు. చాలా బీదవారిఘరిలను కట్టించియిత్తురట, ఇతరులు శక్తికొద్ది ఖర్చులు భరించుకొనవలెనట.

Printed and Published by. G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L